


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 23-10-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 38 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ప్రత్యేక హోదా ఇవ్వాలి

- రెవెన్యూ లోటు, పోలవరానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
- వరదజలాల తరలింపుపై చర్చ
- కడపలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణం చేపట్టాలి
- అమిత్ షాతో ముగిసిన ఏపీ సీఎం జగన్ భేటీ



న్యూఢిల్లీ : కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం ముగిసింది. సుమారు 45 నిమిషాల పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ భేటీలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సీఎం వైఎస్ జగన్, అమిత్ షాతో చర్చించారు. సీఎం వైఎస్ జగన్ వెంట ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, మర్గాని భరత్, నందిగం సురేశ్, రఘురామ కృష్ణంరాజు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ మరోసారి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక హోదా, రెవెన్యూలోటు కింద రావాల్సిన నిధులు, పోలవరం అంచనాలకు ఆమోదం, విభజన చట్టంలోని హామీలు, వెనకబడ్డ జిల్లాలకు నిధులు, నాగార్జునసాగర్, శ్రీశైలంలకు గోదావరి వరదజలాల తరలింపుపై సీఎం వైఎస్ జగన్ అమిత్ షాతో చర్చించారు. రాష్ట్ర విభజన పరిశ్రమలు, సేవా రంగాలపై ప్రతికూల ప్రభావం చూపిందని తెలిపారు. ఆదాయంలో ఈ రంగాల వాటా 76.2 శాతం నుంచి 68.2 శాతానికి తగ్గిందన్నారు.

ప్రత్యేక హోదా ద్వారానే ఈ సమస్యలను అధిగమించగలమని అమిత్ షాకి సీఎం వైఎస్ జగన్ వివరించారు. 201-15 రెవెన్యూ లోటును కాగ్‌తో సంప్రదించి సవరిస్తామని గతంలో ఇచ్చిన హామీని అమిత్‌షాకు గుర్తుచేశారు. ఆ మేరకు సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఏపీలో పారిశ్రామిక అభివృద్ధికోసం రాష్ట్ర పునర్ విభజన చట్టంద్వారా కడపలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే ప్రకాశం జిల్లా రామాయపట్నంలో పోర్టు నిర్మాణ అంశాన్నికూడా సీఎం ప్రస్తావించారు. వీటితోపాటు విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, కాకినాడలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ప్రాజెక్టుల పూర్తికి కావాల్సిన నిధులను సమకూర్చాల్సిందిగా కోరారు. వెనకబడ్డ జిల్లాలకు కేటాయించే నిధుల క్రైటీరియాను మార్చాలన్నారు. ఏపీలో వెనకబడ్డ జిల్లాల్లో తలసరి రూ. 400 రూపాయలు ఇస్తే, బుందేల్‌ఖండ్, కలహండి ప్రాంతాలకు తలసరి రూ. 4000 ఇస్తున్నారని చెప్పారు.

తరువాయి 2లో..

## టీమిండియా నయా చరిత్ర

దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను టీమిండియా క్లీన్‌స్వీప్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించింది. సిరీస్‌ను 3-0తేడాతో కైవసం చేసుకుంది. టెస్టు ఫార్మాట్‌లో దక్షిణాఫ్రికాను భారత్ క్లీన్‌స్వీప్ చేయడం ఇదే తొలిసారి. ఇప్పుడు విరాట్ గ్యాంగ్ సాధించింది. ఇక దక్షిణాఫ్రికాపై భారత్‌కు ఇదే అతి పెద్ద విజయం. (వార్త 8లో..)






## మోదీ ఆలోచనలు అద్వితీయం

### నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత దేశం గురించి ఆలోచిస్తున్న తీరు అద్వితీయమని నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ మంగళవారం చెప్పారు.

ప్రధాన మంత్రి మోదీతో సమావేశమైనందుకు చాలా సంతోషంగా ఉందని అభిజిత్ పేర్కొన్నారు. పీఎం తనతో మాట్లాడటానికి చాలా సమయం కేటాయించారన్నారు. అపూర్వమైన భారత దేశం గురించి తన ఆలోచనా తీరును ఆయన వివరించారని చెప్పారు. విధానాల గురించి వినేవాళ్ళు ఉంటారని, కానీ వాటి వెనుక ఉన్న ఆలోచనల గురించి వినేవాళ్ళు అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఆయన ప్రధానంగా పరిపాలన గురించి మాట్లాడారని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లో ఉండే అపనమ్మకం పరిపాలనపై ఎలా పడుతుందో వివరించారని తెలిపారు. కాబట్టి పరిపాలన ప్రక్రియపై ఉన్నత వర్గాల నియంత్రణ వ్యవస్థలను సృష్టిస్తుందని, బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని తరువాయి 2లో..

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### సఖి వన్ స్టాప్ సెంటర్ల ఏర్పాటు .. బాధిత మహిళలకు ఆసరా
### స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత



విశాఖపట్నం : విశాఖలోని కేజీహెచ్‌లో 42 లక్షల వ్యయంతో నిర్మించిన సఖి వన్ స్టాప్ సెంటర్‌ను మంత్రులు తానేటి వనిత, అవంతి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. అభాగ్య, బాధిత మహిళలకు ఆసరాగా, అండగా ఉండేందుకు సఖి వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సెంటర్ల ద్వారా బాధిత మహిళలకు అయిదు రకాల సేవలను అందిస్తామని పేర్కొన్నారు. వేధింపులకు గురయ్యే మహిళలు 181 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన నాలుగు నెలల పాలనలోనే మహిళా పక్షపాతి అని నిరూపించుకున్నారని అన్నారు. మహిళలకి అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం జగన్‌దేనని ప్రశంసించారు. కేబినెట్‌లో కీలకమైన శాఖలు మహిళలకు అప్పగించిన రాష్ట్రం ఏపీనేని తెలిపారు. మహిళల్లో ఉన్న 53 శాతం ఎనీమియాను తగ్గించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళల అండతోనే తాము అధికారంలోకి వచ్చామని ప్రస్తావించారు. మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమది మహిళా సంక్షేమ ప్రభుత్వమని, వైఎస్సార్‌సీపీ 151 స్థానాలు గెలుచుకోవడంతో మహిళా ఓటర్ల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. లైంగిక, యాసిడ్ బాధిత మహిళలకు అండగా ఈ సఖి వన్ స్టాప్ సెంటర్లు ఉపయోగపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం

తరువాయి 2లో..




## రాయల్ వశిష్ట బోటు ఆపరేషన్ సక్సెస్..

### వెలికితీసిన సత్యం టీమ్ .. బోటు పూర్తిగా ధ్వంసం



రాజమండ్రి: తూర్పుగోదావరి జిల్లా కచ్చులూరు వద్ద గోదావరిలో మునిగిన బోటును బయటకు తీసినట్లు తెలుస్తోంది. ధర్మాడి సత్యం టీమ్ ఈ ఆపరేషన్‌ను సక్సెస్ చేసింది. బోటును సత్యం టీమ్ నీళ్లపైకి తెచ్చింది. నీటి అడుగుభాగం నుంచి రోప్‌ల సాయంతో వెలికితీసి ఒడ్డుకు చేర్చారు. అయితే వశిష్ట బోటు పూర్తిగా ధ్వంసమైంది.

దీంతో బోటుకు సంబంధించిన విడిభాగాలను బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కాగా సెప్టెంబర్ 15న కచ్చులూరు వద్ద గోదావరిలో బోటు మునిగిన సంగతి తెలిసిందే.

## శంకరన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోండి

- 'టాక్ లెస్ డూ మోర్' శంకరన్ నినాదం
- శంకరన్‌తో పనిచేయడం మా అదృష్టం
- సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం



విజయవాడ: విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో మంగళవారం ఏపీ సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి యస్. ఆర్. శంకరన్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరన్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వీ. సుబ్రమణ్యం, కలెక్టర్ తరువాయి 2లో..

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంగా

## ఏపీకి అతిభారీ వర్షాలు..!



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో.. రానున్న మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ బంగాళాఖాతానికి ఆనుకుని నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తులో అల్పపీడన ద్రోణి విస్తరించి ఉందని పేర్కొంది. రానున్న 24 గంటల్లో వాయువ్యం దిశగా కదిలి ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరంలో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ముఖ్యంగా ఈరోజు బుధవారం భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కర్ణాటక కోస్తా ప్రాంతంలో కూడా దీని ప్రభావం ఉంటుందని, 23, 24 తేదీల్లో అక్కడ కూడా ఉరుములు, మెరుపులతో వర్షాలు కురస్తాయని ఐఎండీ అధికారులు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఐఎండీ సూచించింది. ఇక వచ్చే నాలుగు రోజులపాటు ద్వీపకల్ప భారతంలో కూడా వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. తూర్పు, ఈశాన్య భారతంలో ఈనెల 24, 25న తరువాయి 2లో..

# పటిష్టంగా డిగ్రీ పరీక్షల నిర్వహణ

## నిరంతర పర్యవేక్షణ-ప్రత్యేక బృందాలతో తనిఖీలు


ఆచార్య డి.వి.ఆర్.మూర్తి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్షలు పటిష్టంగా జరుగుతున్నాయి. ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన పరీక్షలు విశాఖ, విజయనగరం జిల్లాలలో ప్రశాంతంగా జరుగుతున్నాయి. పరీక్షల నిర్వహణకు పటిష్ట ప్రణాళికను వర్సిటీ అధికారులు అమలు జరుపుతున్నారు. పరీక్ష కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక బృందాలతో తనిఖీలు జరుపుతున్నారు. పరీక్షలు పూర్తి ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నారు. వర్సిటీ యూజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో అబ్జర్వర్లను, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసామన్నారు.

డిగ్రీ కళాశాలల అధ్యాపకులను అబ్జర్వర్స్‌గా నియమించామని, వీరు సమర్ధవంతంగా, పార దర్శకంగా పనిచేస్తున్నారన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి నిర్ధేశించిన విధంగా పటిష్ట ప్రణాళికతో పరీక్షల నిర్వహణ జరుగు తోందన్నారు. వర్సిటీ నూతనంగా ప్రవేశ పెట్టిన బార్ కోడింగ్‌తో కూడిన జవాబు పత్రాల పట్ల మంచి స్పందన వస్తోందన్నారు.

వీటిని కళాశాలల యాజ మాన్యాలు, విద్యార్థులు స్వాగతిస్తున్నారన్నారు. నిబం ధనలను అతి క్రమించిన ఒక కళాశాలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. విష యాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ స్వయంగా పలుమార్లు పరీక్ష కేంద్రా లను పరిశీలించి, పరీక్షల నిర్వహణ విధానాన్ని గమనించారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వ హించడానికి అందరూ సహకరిస్తున్నారన్నారు. భవిష్యత్తులో పరీక్షల విధానాన్ని మరింత బలోపేతం చేస్తూ, పటిష్టం చేస్తామన్నారు.

## వివాహితుడు అదృశ్యం



కంచరపాలెం క్రైమ్ : కంచరపాలెం రాంజీ ఎస్టేట్ పరిదిలో వివాహితుడు అదృశ్యమైనట్లు కంచరపాలెం సి.ఐ కృష్ణరావు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి కంచరపాలెం రాంజీ ఎస్టేట్ వద్ద నివాసముంటున్న దానాల దుర్గా రావు (45) ఈనెల 17 వ తేది మద్యా హ్నం స్థానిక రైతు బజార్ వద్ద నుండి కూర గాయలు తీసుకు వచ్చేందుకు వెళ్లి ఇంటికి తిరిగి రావకపోవడంతో బంధు వులు, తెలిసిన వారి ఇంటి వద్ద వెతికిన ప్రయోజనం లేకపోవడంతో అతడి భార్య దానాల ఈశ్వరమ్మ కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన వ్యక్తి 5 .5 అడుగుల ఎత్తు నలుపు రంగు కలిగి ఉంటాడని అతడి చేతిపై బార్య ఈశ్వరమ్మ పేరుతో పచ్చ బొట్టు ఉంటుందని అతడు ఇంటినుండి వెళ్ళిన సమయంలో తెలుపు జరాలు కలిగిన నీలిరంగు టీ షర్ట్ క్రీమ్ కలర్ లుంగీ ధరించి వున్నాడని అతడి ఆచూకీ గుర్తించిన వారు కంచరపాలెం పోలీస్ స్టేషన్ 0891 - 2558241 సమాచారమందించాలని కోరారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

నాతవరం : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులను నివారించేందుకు పిహెచ్‌సి, ఆర్‌డబ్ల్యూఎస్ పంచాయతీ రాజ్‌శాఖాధికారులు ముందస్తు చర్యలు చేపట్టా లన్నారు. గ్రామాల్లో దోమలు లేకుండా ఎప్పటికప్పుడు... డ్రైనేజీలు శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించామన్నారు. తాగునీటి పథకాలు బోర్లలో క్లోరినేషన్ సకాలంలో చేయా లన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఉపాధి హామీ పథకం పనులను గ్రామసభలు ద్వారా గుర్తించా లన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అమల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

## ఈ నెల 24న ఇసుక పాలసీపై నిరసన దీక్షలు

### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం : ఈ నెల 24వ తేదీన ఇసుక పాలసీపై నర్సీపట్నం అబీద్‌సెంటర్‌లో అఖిలపక్షంతో కలసి నిరసన దీక్షలు చేయనున్నట్లు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపార. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలపై నర్సీపట్నం డివిజన్ స్థాయిలోని బిజెపి, సిపిఐ, సిపిఎం, జనసేన పార్టీలు, భవన నిర్మాణ కార్మికులతో నిరసన దీక్ష చేపడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధానాల వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బ తింటుందన్నారు. రూ.1300ల కోట్లతో ప్రభుత్వ భవనాలకు రంగులు వేశారని, కానీ త్వరలో స్థానిక ఎన్నికలు వస్తున్నాయని, అప్పుడు మళ్లీ రంగులు ఎన్ని కోట్లతో రంగులు మారుస్తారని ప్రశ్నించారు. నర్సీపట్నంలో సుమారు 70 శాతం పనులు పూర్తి అయిన వాటిని కూడా ఆపేశారన్నారు. రాష్ట్రంలో ఐదు రకాల బ్రాండ్ల మద్యం మాత్రమై అమ్మకునే విధానాన్ని ప్రవేశ పెట్టేందుకు చూస్తున్నారన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ వలన నాటు సారా విక్రయాలు పెరిగాయన్నారు. ఏమి సాధించారని 100 రోజుల పండుగ చేసుకున్నారని విమర్శించారు. 45 సంవత్సరాలకు పెన్షన్ ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన పథకాలు కన్నా రద్దు చేసినవి ఎక్కువ అన్నారు. ఇసుక విధానం పై 20 లక్షల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని,తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 24వ తేదీ ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు నర్సీపట్నం అబీద్‌సెంటర్‌లో అఖిలపక్షంతో కలసి నిరసన దీక్షలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వి.రామచంద్రరాజు, సిపిఐ పట్టణ సమితి సభ్యులు శ్రీనివాస చౌదరి, జనసేన నియోజక వర్గ నాయకులు రాజాన వీర సూర్య చంద్ర, అఖిలపక్ష నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల క్రీడాపోటీలకు సన్నాహాలు

## - నవంబరు 6 నుంచి ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్ - ట్రోఫీలను ఆవిష్కరించిన మావూరి, విజెఎఫ్



విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం-సీఎంఆర్ సంస్థలు సంయుక్తంగా నవంబరు 6 నుంచి జర్నలిస్టుల స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ పోర్టు ట్రస్ట్ ఇండోర్, అవుట్ డోర్ మైదానాల్లో విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ సహకారంతో ఆయా పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఇందుకు సంబంధించిన ట్రోఫీలను సీఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ మంగళవారం ఇక్కడ జడ్జి కోర్టు సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మావూరి మాట్లాడుతూ ప్రతీ ఏటా క్రమం తప్పకుండా వీజెఎఫ్-సీఎంఆర్లు సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహిస్తూ వస్తున్నాయన్నారు. సమాజానికి నిరంతర సేవలు అందించే జర్నలిస్టులకు ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శరీర దేహదారుడ్యం మెరుగుపడుతుందన్నారు. జర్నలిస్టులకు ఉపకరించే ఈ క్రీడాపోటీలకు గత కొన్నేళ్లుగా తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. వైజాగ్ జర్న లిస్టుల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్.దుర్గారావులు మాట్లాడుతూ దేశంలోనే జర్నలిస్టుల రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించిన ఘనత వీజేఎఫ్ కే దక్కుతుందన్నారు. ఇప్పటివరకూ నాలుగు సార్లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఆతిథ్య మిచ్చామన్నారు. క్రమం తప్పకుండా ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తూ వస్తున్నా మన్నారు. విద్య, వైద్యంతో పాటు నిరంతరం అనేక సంక్షేమ కార్య క్రమాలను, పండుగలను సభ్యుల సౌకర్యార్థం నిర్వహిస్తున్నా మన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులు వున్నప్పటికీ అందరి సహకారంతో జర్నలిస్టుల సంక్షేమానికి తమ పాలక వర్గం పూర్తి స్థాయిలో పాటు పడుతుందన్నారు. ఈ ట్రోఫీల ఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆర్.నాగ రాజ్ పట్నాయక్, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, ఇరోతి ఈశ్వరరావు, దివాకర్, మాధవరావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషన్ హరిచందన్‌కు సమస్యలపై వినతిపత్రం సమర్పించిన కొలవంటి



విశాఖపట్నం : మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషన్ హరిచందన్ పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేసిన మన రాష్ట్ర గవర్నర్‌ని చీపురుపల్లి కప్పరాడ ప్రైవేట్ ప్రాపర్టీ ఎస్టేట్స్ ఆఫ్ మహారాణి కొలవంటి కావేరి లక్ష్మీబాయి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆమెకి జరుగుతున్న సమస్యలను వివరించారు. తనకు పూర్వీకుల నుండి దఖలపడిన విశాఖజిల్లా చీపురుపల్లి భూమి 6600 పై ఎకరాలు మరియు కప్పరాడ 1489 ఎకరాల భూమిని ప్రభుత్వం 22ఎ లో చేర్చిన దానిని తొలగించినమని తనకు 18-14 సంవత్సరం నుండి పూర్తి డాక్యుమెంట్స్ ఉన్నాయని వివరించారు. తదుపరి వెంటనే ప్రభుత్వానికి 200 ఎకరాలు భూమిని మరియు త్రివిధ దళాలు అయిన ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్, వంటి వాటికి 50 ఎకరాలు భూమిని డొనేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు మరికొన్ని శాఖలకి మరియు బడుగు, బలహీన మరియు సామాజిక వర్గాలకు భూమి ఉచితంగా ఇవ్వడానికి వెల్లడించారు. ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కోరారు. ఈ విషయమై గవర్నర్ మాతృభాష అయిన ఒరియాలో ఇద్దరు మాట్లాడుకోవడం జరిగింది. తనకి జరుగుతున్న అన్యాయం గురించి భూమి ఆక్రమణదారులు, కబ్జాదారులు చేతిలో కరిగిపోతుందని అదేవిధంగా ప్రభుత్వం నా భూమిని 224లో చేర్చునందువలన నష్టాలపాలవు తున్నామనీ, దీనికి తగు న్యాయం చేయమని గవర్నర్‌ని కోరారు. ఈ విషయమై మాట్లాడుతూ గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ మీరు ప్రభుత్వానికి భూమిని ఇస్తునందనకు అభినందిస్తూ కావేరి లక్ష్మీబాయితో సంతోష్ వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఎప్పుడు చిత్తశుద్ధితో పని చేస్తుందని కార్యచరణతో ముందుకి వెళుతుందని నమ్మబలికారు.

కావేరి లక్ష్మీబాయి అథరైజ్డ్ పర్సన్ మొల్లి కమల్ కుమార్ మరియు డి. శ్రీనివాస్, వినయ్‌లు పాల్గొని గవర్నర్‌కి వినతి పత్రం సమర్పించారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రత్యేక హోదా ఇవ్వాలి



అదే తరహాలో ఏపీలోని వెనకబడ్డ జిల్లాలకు ఇవ్వాలన్నారు. ఏపీలో వెనకబడ్డ 7 జిల్లాలకు ఇప్పటివరకూ రూ. 2100కోట్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ. 1050 కోట్లుమాత్రమే ఇచ్చారని.. మిగిలిన మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. పోలవరం ప్రాజెక్టులో సవరించిన అంచనాల ప్రకారం రూ. 55,548.87 కోట్లకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. అందులో రూ.33వేలకోట్లు భూసేకరణ, ఆర్ అండ్ ఆర్‌కు ఖర్చు అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసిన రూ. 5,073 కోట్లను వెంటనే విడుదలచేయాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కోసం రూ.16 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. వీలైనంత త్వరలో నిధులు ఇవ్వడానికి సంబంధిత మంత్రిత్వ శాఖను కోరాలన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు పనుల్లో రివర్స్ టెండరింగ్ ప్రక్రియద్వారా రూ. 838 కోట్ల ప్రజాధనాన్ని ఆదా చేశామని అమిత్‌షాకు సీఎం జగన్ తెలిపారు. హెడ్ వర్క్స్, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులో రూ. 780 కోట్లు, టన్నెల్ పనుల్లో రూ. 58 కోట్లు ఆదా అయిన విషయాన్ని వివరించారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుకు గోదావరి వరదజలాల తరలింపు అంశాన్ని సీఎం జగన్ అమిత్ షాతో చర్చించారు. గడచిన 52 సంవత్సరాల్లో కృష్ణానదిలో నీటి లభ్యత సగటున ఏడాదికి 1,230 టీఎంసీల నుంచి 456 టీఎంసీలకు పడిపోయిందని వివరించారు. మరోవైపు గోదావరిలో గడచిన 30 సంవత్సరాలుగా సగటున ఏడాదికి 2,780 టీఎంసీల జలాలు సముద్రంలోకి పోతున్నాయని తెలిపారు.

కృష్ణా జలాలపై ఆధారపడ్డ రాయలసీమ, కృష్ణాడెల్టా సహా తాగునీరు, సాగునీటి కొరత ఉన్న ప్రాంతాలకు గోదావరి వరద జలాలను తరలించే ప్రాజెక్టును చేపట్టాల్సిందిగా సంబంధిత శాఖలను ఆదేశించాలని కోరారు. దీనివల్ల రాష్ట్రంలోని సాగునీరు, తాగునీరు కొరత ఉన్న ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయని, ఆ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితులు అనూహ్యంగా మారుతాయని సీఎం వైఎస్ జగన్ అమిత్ షాకు తెలిపారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు, వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే విజయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ఆలోచనలు అద్వితీయం

కాదని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో తాను బ్యూరోక్రసీని ఏ విధంగా సంస్కరించేందుకు, మరింత బాధ్యతాయుతంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నదీ మోదీ వివరించారని తెలిపారు.

బెనర్జీ మంగళవారం ప్రధాన మంత్రిని ఆయన నివాసం 7, లోక్ కల్యాణ్ మార్గ్‌లో కలిశారు. అనంతరం మోదీ ఓ ట్వీట్‌లో బెనర్జీతో వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. బెనర్జీ సాధించిన విజయాలపట్ల భారత దేశం గర్విస్తోందని పేర్కొన్నారు. ఇండియన్-అమెరికన్ ఆర్థికవేత్త బెనర్జీకి ఈ నెల 14న నోబెల్ బహుమతి లభించింది. ఈ బహుమతిని బెనర్జీతోపాటు ఫ్రెంచ్ ఆర్థికవేత్త ఎస్తేర్ డఫ్లో, అమెరికన్ ఆర్థికవేత్త మైఖేల్ క్రెమెర్‌లకు సంయుక్తంగా ప్రకటించారు. పేదరిక నిర్మూలనపై వీరు చేసిన పరిశోధనలకు ఈ బహుమతి లభించింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంగా ఏపీకి అతిభారీ వర్షాలు..!

వర్షాలు కురుస్తాయని తెలిపింది. మధ్య భారతంలో వచే? మూడు రోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరోవైపు బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీయ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని ఆర్టీజీఎస్ హెచ్చరించింది. మంగళవారం నుంచి చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, క ృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. మిగిలిన జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని సూచించింది.

## శంకరన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోండి

ఇంతియాజ్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్. వీ. సుబ్రమణ్యం మాట్లాడుతూ.. శంకరన్ లాంటి వ్యక్తితో కలిసి పనిచేయడం మాకు ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. జీవితంలో ఎదగాలి అనుకునేవారు శంకరన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. శంకరన్ అధికారిగా పనిచేసే రోజుల్లో జిల్లాలో పర్యటించిన సందర్భాల్లో పరిష్కరించాల్సిన సమస్యలను డైరీలో నమోదు చేసేవారని గుర్తుచేశారు. ఆయన రాసిన వ్యాసాలు నేటి యువత అందరూ చదవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పేద వర్గాలకు అండగా నిలబడిన శంకరన్ లాంటి వ్యక్తి నిరాడంబరతకు నిలువెత్తు రూపం అని కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ కొనియాడారు. 'టాక్ లెస్ డూ మోర్' అన్నదే శంకరన్ నినాదం అని సీపీఐ మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు, ఫైనాన్స్ సెక్రటరీ యస్.యస్. రావత్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి రవిచంద్ర ,టొబాకో బోర్డు సెక్రెటరీ సునీత, చైల్డ్ అండ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సెక్రెటరీ దమయంతి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో యధేచ్చగా బెల్ట్ షాపులు

కోటవురట్ల : నూతన మద్యం విధానంలోనూ పాత పరిస్థితే కొనసాగుతుంది. మండలంలోని అనేక గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ యధేచ్చగా జరుగుతుంది. కూల్ డ్రింకు షాపులు, బడ్డీ కొట్లు బార్లుగా మారుతున్నాయి. అధికారికంగా పాములవాక, కె.వెంకటాపురం, కోటవురట్ల గ్రామాల్లో ప్రభుత్వ వైన్ షాపులను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక వ్యక్తికి మూడు బాటిళ్లు మించి ఇవ్వడం లేద. దీంతో పల్లెల్లో అనధికారికంగా నడుపుతున్న బెల్టు షాపుల నిర్వాహకులు వారి బంధువులను ప్రభుత్వ దుకాణాలకు పంపించి రోజుకి 20 బాటిళ్ల వరకు అమ్మకాలు సాగిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం దశల వారీగా మద్య నిషేదాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించింది. అందులో భాగంగానే బెల్టు షాపులను పూర్తిగా నిర్మూలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎక్సైజ్ అధికారుల కంటే పోలీసులు బెల్టు బిగించారు. గ్రామాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించడంతో పాటు బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. దీంతో చాలా వరకు ఈ దుకాణాలు తగ్గిపోయాయి. అయితే ప్రస్తుతం మళ్లీ అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటల నుండి అమ్మకాలు మొదలువుతున్నాయి. వైన్ షాపల్లో అమ్మే ధర కంటే ఇక్కడ బాటిల్‌పై అదనంగా రూ.20లకు విక్రయిస్తున్నారు.

దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సచివాలయ ఉద్యోగులు సమర్ధంగా పని చేయండి

మాకవరపాలెం : గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఎంపిడిఒ అరుణశ్రీ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె గ్రామ సచివాలయ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు.

# హెల్త్ వాలంటీర్లను ఆదుకోరా?...



అరకులోయ : విశాఖ మన్యం 11 మండలాల ఆయా గిరిజన ఆశ్రమ మరియు గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న హెల్త్ వాలంటీర్లు గత 80 రోజుల నుండి పాడేరు ఐ.టీ.డి.ఎ కార్యాలయం ముందు ఆకలి, దాహం, ఎండ, వానలో పస్తులుండి తమ పిల్లపాపలతో సైతం వచ్చి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కానీ, ఇటు అధికారులు కానీ కనీసం స్పందించడం లేదని ఆయా పాఠశాలల ధర్నాలో వున్న గిరిజన హెల్త్ వాలంటీర్లు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ సమ్మెలో భాగంగా గత 80 రోజుల నుండి తాంగుల రమేష్ అనే ఆరోగ్య కార్యకర్త సమయానికి భోజనం తినక ఆరోగ్యం క్షీణించి తీవ్ర మనస్తాపంతో హఠాత్తుగ శనివారం రాత్రి మరణించాడు. తమ స్థానంలో స్టాఫ్ నర్సులు నియమిస్తన్న ఆలోచన ప్రభుత్వం వెంటనే వెనక్కి ఉపసంహరించు కోవాలని కన్నీళ్ళతో అంటున్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం స్పందించాలి, గత 15 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో పిల్లపాపలతో జీవితం కొనసాగిస్తున్నామని ఈ ఉపాధినే నమ్ముకొని జీవిస్తున్నామని పాత్రికేయుల ముందు వాపోయి అనేక వేదనలతో ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం వారు వెంటనే స్పందించి మన్యం 11 మండలాల ఆయా పాఠశాలల ఆరోగ్య కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కన్నీళ్ళు పెడుతున్నారు.స్వర్గీయ తాంగుల.రమేష్ ఆత్మకు శాంతి కలగాలని ఉద్యోగులు అందరు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మన్యం 11 మండలాల ఆయా పాఠశాలల హెల్తు వాలంటరీలు పాల్గొని తమకు న్యాయం చేసే వరకు ఈ సమ్మె తప్పదని తమ సమస్యలు పరిష్కారం చెయ్యకపోతే దేనికైనా వెనకడుగు వెయ్యబోమని అంటున్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు చోడవరం బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల ఎంపిక



చోడవరంః స్థానిక పభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన నియోజకవర్గంలోని పాఠశాల స్థాయి క్రీడా పోటీలలో స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కృష్ణ కుమారి తెలిపారు.అండర్-14, వంద మీటర్లు పరుగులో పి.భువన, అండర్-17 విభాగం 1500 మీటర్లు పరుగు పందెంలో పి.ఇందు, 800 మీటర్లు పరుగులో ఎస్.మాధవి విజేతలుగా నిలచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాగా, ఖోఖో అండర్ -17 విభాగంలో కె.శ్యామల, జి.వరలక్ష్మి, వి.గీత, ఖోఖో అండర్-14 విభాగంలో డి.భవ్య, పి.యశోద, ఎంపికయ్యారని, కబడ్డీ అండర్-17 విభాగంలో జి.వరలక్ష్మి, వి.గీత, విజేతలుగా నిలచి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జె.సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను, వ్యాయామ ఉపాధ్యాయురాలును ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

***జుత్తాడ హైస్కూల్ విద్యార్థినిలు ఎంపిక:-***

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన నియోజకవర్గంలోని పాఠశాలల స్థాయి క్రీడా పోటీలలో జుత్తాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభకనబరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి సీతబాబు తెలిపారు.వాలీబాల్, కబడ్డీ అండర్-17 విభాగంలో ఎస్.ప్రవీణ, ఎస్.వెంకటలక్ష్మి, అండర్-14 వాలీబాల్, ఖోఖో, వందమీటర్లు పరుగు పందెలో టి.కరుణకుమారి, జి.పద్మశ్రీ విజయం సాధించారన్నారు. విజేతలు త్వరలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# యోగ సిద్ధాంజేయస్వామికి ప్రత్యేక పూజలు




కంచరపాలెంః ఎన్.హెచ్5 దరి సూర్యనగర్ 5వ పట్టణ పోలీసు స్టేషన్ ప్రక్కన గల శ్రీశ్రీశ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసి యున్న యోగ సిద్ధాంజనేయ స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి శ్రీకాంతాచార్యులు శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారాన్ని పురస్కరించుకొని సన్నిధిలో గల ఉత్సవ మూర్తికి అభిషేకములు నిర్వహించి నూతన వస్త్రములతో అలంకరించి సింధూరార్చన, తమలపాకుల పూజ వేడుకకగా జరిపారు. తదుపరి స్వామి వారిని నిమ్మకాయల మాల, వడ మాలతో అలంకరించారు. సుందరాకాండ పారాయణ, హనుమాన్ చాలీసా పఠనం చేయడం జరిగింది. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారిని దర్శించుకొని ఆధ్యాత్మిక అనుభూతికి లోనైనారు. ఆలయ అర్చకులు సర్వాంగ సుందరంగా స్వామి వారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు, పరిసర ప్రాంత వాసులు, వివిధ ప్రాంతాల నుండి కూడా భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదములు స్వీకరించారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

# భారత్‌కో జానో క్విజ్ పోటీలు

విశాఖపట్నంః భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగరశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అక్కయ్యపాలెంలో గల వాగ్దేవి స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులలో దాగి వున్న జ్ఞాన ప్రతిభను వెలికితీసేందుకు గానూ 33వ భారత్‌కో జానో క్విజ్ పోటీలను ఈ నెల 25వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నాము. ఈ పోటీలలో ప్రభుత్వ మరియు ప్రవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవచ్చును. 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే పాల్గొనాలి. ఈ పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు ఈ దిగువ సెల్ నెంబర్లకు 9849582405, 9246622563 సంప్రదించవలెను. లేనియెడల నేరుగా అక్కయ్యపాలెం వాగ్దేవి స్కూల్‌లో మీరు పాల్గొంటున్నట్లుగా మీ పాఠశాల తరుపున దరఖాస్తును ఈ నెల 24వ తేదీ లోపుగా అందివ్వగలరు.

## వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అమ్మఒడి పుస్తకాల పంపిణీ



విశాఖపట్నంః జగనన్న 'అమ్మఒడి పథకం'లో భాగంగా వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ అధ్వర్యంలో విశాఖపట్నం, చినవాల్తేరు, కొటాక్ స్కూల్‌లో పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్. సి.పి. విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న అమ్మఒడి పథకం రాష్ట్రంలోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా ప్రజా సంకల్పయాత్ర ద్వారా తెలుసుకొని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రప్రధమంగా బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమములో వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా బాలకార్మిక వ్యవస్థన రూపుమాపి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అక్షరాస్యతను మొదటి స్థానంలో నడుపుటకు ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి స్ఫూర్తితో విశాఖనగరంలో ఉన్నటువంటి అన్ని పాఠశాలల్లో జగనన్న అమ్మఒడి నోటు పుస్తకాలను పంపిణీ చేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో వై.యస్.ఆర్. సి.పి. విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు, ఏయూ అధ్యక్షులు బి. మోహన్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.కళ్యాణ్, కె.ధీరాజ్, విద్యార్థి నాయుకులు సి.హెచ్. క్రాంతికిరణ్, కె. సాయిక్రిష్ణ, నిషేక్, అశీశ్, త్రినాథ్, వెంకటేష్, మణీ తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నవంబరు 2న పంచాంగకర్తల సమావేశం



సింహాచలం: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు అర్చక ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 2న సింహాచల దేవస్థాన సౌజన్యంతో పంచాంగ కర్తల సమావేశం జరిపేందుకు నిర్ణయించగా ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 80 మందికి ఆహ్వానాలు పంపినట్టు వీరందరూ సమావేశంనకు హాజరై ప్రభుత్వం తరుపున పండగలు ఉత్సవాలు సెలవు దినాలను అందరూ నిర్ణయించనున్నారు ఈ కార్యక్రమానికి శారదా పీఠాధిపతి మరియు ఉత్తర పీఠాధిపతి లు హాజరవుతారని తెలిపారు ఈ సమావేశానికి ప్రాథమిక చర్చా మంగళవారం అప్పన్న ఆలయంలో ఈ ఓ ఎంవెంకటేశ్వరరావు సారథ్యంలో జరిగింది. సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ అర్చక ట్రయినింగ్ అకాడమీ అధ్యక్షులు కృష్ణ శర్మ , స్థానాచార్యులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దుడ్డుపాలెం పాఠశాలలో కంచాలు వితరణ



చోడవరంః మండలంలోని దుడ్డుపాలెం గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు విద్యా కమిటీ ఛైర్మన్ కూర్మదాసు తాతబాబు, గ్రామ పెద్దల సహకారంతో 100 స్టీలు కంచాలు, ఉపాధ్యాయులు వినియోగించేందుకు నాలుగు కుర్చీలన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాద్రప్పడుకు మంగళవారం అందచేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు వంట షెడ్డు వద్ద మంచినీటి కుళాయిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ ఛైర్మన్‌కు, గ్రామ పెద్దలకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైనవారందరికీ ఇళ్లు



విశాఖ సిటీః 21, 22 తేదీల్లో ద్వారక్రా బజార్‌లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో వార్డు టిడిపి అధ్యక్షుడు దొడ్డి బాపు ఆనంద్ మాట్లాడుతూ పార్టీకి సంబంధం లేకుండా అన్ని పార్టీల వారికి అర్హులైన అందరికీ ఇల్లు వచ్చేలాగా చూడవలసిందిగా వాలంటరీలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 27వ వార్డు టిడిపి అధ్యక్షులు దొడ్డి బాపు ఆనంద్, వైసిపి నాయకులు నాగరాజు, ఇందు వర ,ఇలియాస్, రామకృష్ణ , సతీష్ ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకోవాలి

## అధికారులు తక్షణమే స్పందించాలి



విశాఖ క్రైం : పరదేశి పాలెం గ్రామంలో గత మూడు నెలల నుంచి బొర అప్పారావు, బోర గీత రెడ్డి, నరహరి అనే వ్యక్తులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని బాధితులు బోర ప్రసాద్, బోర గోవిందు, బోర సూరమ్మ తదితరులు ఆరోపణలు చేశారు.

వీరిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలంటూ వారు కోరారు. వి జెఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బోర ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ బొర అప్పారావు, బోర గీత రెడ్డి ల కుటుంబం సుమారు 50 సంవత్సరాల క్రితమే వారి ఆస్తులను వారి దగ్గర బంధువులకు అమ్మి వేసి గ్రామం వదిలి వెళ్ళిపోయారనీ, ఇప్పుడు మరలా గ్రామానికి తిరిగి వచ్చి ఇదివరలో ఉన్న తమ రికార్డుల ప్రకారం గా తప్పుడు పత్రాలు సృష్టించి గత 50 సంవత్సరాల నుంచి అనుభవదారు లైన రైతుల భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు.

ఇతరుల భూములు ఆక్రమించి వాటిలో గోడలు కట్టడం, ఇల్లు కట్టడం చేస్తున్నారని బాధితులు తెలిపారు. బోర గీతారెడ్డి మీద పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో అనేక కేసులు నమోదు కాబడి ఉన్నాయన్నారు. గ్రామస్తులందరూ గీతారెడి పాలిస్టిన్ల అచీూ ాఔలు నకు కాడు ఉన్నాయన్నారు. గ్రామస్తులందరూ గీతారెడ్డి చేస్తున్న దురాగతాల పై అధికారులందరికీ అనేకసార్లు విన్నవించడం కూడా జరిగిందని, కానీ ఇంతవరకు తగు న్యాయం జరగలేదని వారు వాపోయారు. ఈ సమావేశంలో బాకీ దుర్గ, బోర గురమ్మ, బోయి పోలిపల్లి, బోర రామయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను మొండి బకాయిలు వసూలుపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

విశాఖ సిటీః అక్టోబరు- మార్చి అర్ధ సంవత్సరం పన్ను చెల్లించండి. - వడ్డీ రాయితీ పొందండి. ఖాళీ స్థలాలను పరిశుభ్రం చేసేలా ఆదేశించండి. డెంగు, మలేరియా వ్యాధులకు పెరిగిన చెత్త, పొదలు కారణం. స్పెషల్ డ్రయిన్ నిర్వహించి రెవెన్యూ వసూలు చేయండి. జి.వి.ఎమ్.సి. పరిధిలో ఆస్థి పన్ను మొండి బకాయిలు వసూలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమీషనర్ డా జి.సృజన పేర్కొన్నారు. తన ఛాంబర్‌లో మంగళవారం అందరు అధికారులు రెవెన్యూ సిబ్బందితో ఆస్థి పన్ను వసూలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందించని బకాయి దారులకు జప్తు నోటీసులు జారీ చేయవలసిందిగా ఆదేశించారు. అక్టోబరు-మార్చి అర్ధసంవత్సరానికి పన్నులు చెల్లించడం ద్వారా వడ్డీ రాయితీ పొందే అవకాశం ఉన్నట్లు ఆస్తి పన్ను దారులను చైతన్యవంతలు చేయాలని కోరారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా చేసేలా ఖాళీ స్థలాల యజమానులను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. ఖాళీస్థలాలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తా చెదారం వల్లనే దోమలు వ్యాప్తి చెందడం, మలేరియా తదితర వ్యాధులకు కారణంగా భావించారు. అందరు అధికారులు, రెవెన్యూ అధికారులకు ఆస్తిపన్ను, నీటిపన్ను, ఖాళీ స్థలాల పన్ను, డి డి ట్రేడ్ లైసెన్సలను నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయమని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఏసిడిలు సోమన్నారాయణ ఏ.వి.రమణి, సన్యాసిరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై. మంగపతిరావు, డిప్యూటీ కమీషనర్ (రెవెన్యూ) ఫణిరాం, అందరు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల పోటీల తేదీలు మార్పు

- నవంబర్ 5లోగా పేర్లు నమోదు చేసుకోవాలి
- ప్రవేశం ఉచితం.. 16 ఏళ్ల లోపు వారంతా ఆహ్వానితులే
- వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు

సిరిపురం: నవంబర్ 14న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వీఎంఆర్డీఏ అధ్వర్యం లో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే పోటీలను నవంబర్ 8, 9 తేదీలకు మార్చడం జరిగిందని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను తొలుత నవంబర్ 12, 13 తేదీలలో నిర్వహించాలని భావించినప్పటికి పిల్లల పరీక్షలను దృష్టి లో పెట్టుకొని 8, 9 తేదీలకు మార్చడం జరిగిందని ఆయన తెలిపారు. 14వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుండి ముగింపు వేడుకలు జరుగుతాయని, విజేతలకు బహుమతుల ప్రదానం తో పాటు అతిధుల సందేశాలు ఉంటాయని అన్నారు. ఉదయం 10 గంటల నుండి స్పెల్ బీ, డ్రాయింగ్, జానపద, శాస్త్రీయ నృత్య పోటీలు, క్విజ్, వక్తృత్వ , వ్యాసరచన అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

స్పెల్ బీ , డ్రాయింగ్ పోటీలు సీనియర్, జూనియర్ విభాగాల్లో జరుగుతుందని, క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన సీనియర్ విభాగాల్లో, గ్రూప్ డాన్స్ ఓపెన్ కేటగిరి లో జరుగుతుందని తెలిపారు. గ్రూప్ డాన్స్‌కు గ్రూపులో 10 మంది లోపల సభ్యులు వుండాలని స్పష్టం చేశారు. 7వ తరగతి వరకు జూనియర్స్ గాను, 8,9,10 వ తరగతుల వారు సీనియర్స్ గాను భావించడం జరుగుతుందన్నారు. డ్రాయింగ్ లో విశాఖ అందాలు అనే అంశంపై, వక్తృత్వ పోటీలో సీనియర్స్ విభాగం లో 2020 నాటికి ప్లాస్టిక్ రహిత విశాఖ బీచ్ క్లీనింగ్ పై ప్రత్యేక దృష్టి అనే అంశం పై ఉంటుందని అన్నారు. అదే విధంగా వ్యాస రచన పోటీలో సీనియర్స్ కు సోషల్ మీడియా దాని ప్రభావం అనే అంశాలపై పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ రెండు రోజులు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు 14వ తేదీన జరిగే ముగింపు సదస్సు లో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. ప్రవేశం ఉచితమని, ఈ పోటీల్లో పాల్గొన దలిచిన విద్యార్థిని విద్యార్థులు నవంబర్ 5వ తేదీ లోగా చిల్డ్రన్ అరెనా నందు సాయంత్రం 5 గంటల లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. పోటీల్లో పాల్గొనే ప్రతి ఒకరికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్లను, విజేతలకు విన్నర్ సర్టిఫికేట్లతో పాటు బహుమతులను ముఖ్య అతిధులు, ఉన్నతాధికారులచే అందజేయడం జరుగుతుందని అన్నారు . ఇతర విరాలకు 9989923449, 9491322212, 9666642988 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

# ఘనంగా భీమిలి ఉత్సవ నిర్వహణ

## పర్యాటక శాఖ ఆర్. డి. రాధా కృష్ణమూర్తి




భీమునిపట్నం: పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న భీమిలి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రాధాకృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల ముందస్తు సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త ముత్తంశెట్టి మహేష్ తో కలిసి వివిధ శాఖల అధికారులు, నగర ప్రముఖులతో చర్చించారు. నాయకులు, అధికారులు, ప్రజల సమన్వయంతో భీమిలి ఉత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. ఈ ఉత్సవాలలో భీమిలి పౌరులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని, ఉత్సవ నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని పిలుపు ఇచ్చారు. వివిధ అంశాలకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రమైన భీమునిపట్నం ఘన చరిత్రను చాటిచెప్పే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ క్రీడా పోటీలు, మహిళలకు ముగ్గులు వంటల పోటీలు ఉంటాయని, కోలాటం తప్పెటగుళ్ళు సాము గరిడీ జాలరి నృత్యం మొదలైన జానపద కళా రూపాల ప్రదర్శన పడవల పోటీ, బోట్ల ర్యాలీ నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త మహేష్ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, అందరిని భాగస్వామ్యం చేసుకొని ఉత్సవాలు చేయాలని మంత్రి శ్రీనివాస రావు ఆదేశించారు అన్నారు.

తరువాత వివిధ రంగాలలో నిష్ణాతులైన వారు, పట్టణ ప్రముఖులు, ఉత్సాహవంతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ డీ డీ తనూజ రాణి, ఈడీ పెంటోజి రావు, టి ఐ ఓ పూర్ణిమా దేవి జెడ్ సి సిహెచ్ గోవిందరావు ఎంపీడీవో పి వెంకట్రావు షణ్ముఖ రావు కరుణాకర్ రెడ్డి అల్లిబిల్లి నర్సింగరావు సిహెచ్ ప్రమీల గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### కలవరపెడుతున్న కాలుష్యం

దేశంలో వాతావరణ వైరుధ్యాలు కలవరపెడుతున్నాయి. అయితే అతివృష్టి లేదా అనావృష్టి తీరుగా పరిస్థితి మారిపోయింది. గతితప్పిన రుతుపవనాల కారణంగా నెలలు తిరుగకముందే ఒక ప్రాంతంలో పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. వర్షాభావంతో తాగునీటి కటకట పరిస్థితులు ఒకవైపు, మరోవైపు వరదలు ముంచెత్తుతున్నాయి. ఈశాన్య, ఉత్తర భారతంలో పోటెత్తిన వరదల వల్ల నదులు, వాగులు వంకలు పొంగిపొర్లాయి. జిల్లాలకు జిల్లాలు వరదనీటిలో మునిగిపోయాయి. అస్సాం, బీహార్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు కనివినీ ఎరుగని వరద బీభత్సానికి గురయ్యాయి. కొన్నేండ్లుగా ముంబాయి, చెన్నై నగరాలను వరదలు క్రమం తప్పకుండా ముంచెత్తుతూనే ఉన్నాయి. 120 ఏండ్లలో ఎన్నడూ లేనివిధంగా కర్ణాటక రాజధాని బెంగళూరు కూడా వరదనీటిలో మునిగిపోయింది. ఒక్క బీహార్‌లోని వరద తాకిడి వందలాదిమంది మృత్యువాత పడ్డారు. సైన్యం, విపత్తు నిర్వహణ దళాలు లక్షమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పశ్చిమబెంగాల్‌లోని మాల్దా జిల్లాలో నాలుగు వందల గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నా యి. అస్సాంలో కూడా వందలాది మంది వరదల్లో చనిపోయారు. రెండువేలకు పైగా గ్రామాలు నీట మునిగి 26 లక్షల మంది సర్వం కోల్పోయారు. ఈ వరదల కారణంగా దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన కజిరంగా జాతీయ వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఎనభై శాతం నీట మునిగి అరుదైన జంతుజాలం చనిపోయింది. ఈ మధ్యకాలంలో కేరళను ముంచెత్తిన వరదలు తీవ్రనష్టాన్ని కలిగించాయి. ఇలా క్రమంతప్పకుండా ముంచెత్తుతున్న వరదలను ఎదుర్కోవాలంటే దీర్ఘకాలిక, ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ అవసరం. అలాగే తక్షణంగా వరద ముప్పునుంచి రక్షణకు ముందస్తుగా చేపట్టాల్సిన కనీస చర్యలను ప్రభుత్వాలు చేపట్టకపోవటమే దీనికి కారణం. వరద బీభత్సాలకు ప్రకృతి వైపరీత్యాలే కారణమైనప్పటికీ మానవ తప్పిదాల పాత్ర కాదనలేం. విచక్షణ రహితంగా అడవుల నరికివేత, వాతావరణంలోకి విచ్చలవిడిగా వదులుతున్న కార్బన్‌డై ఆక్సైడ్ వాయువుల కారణంగా భూతాపం నానాటికీ పెరిగిపోతున్నది. ఈ విపరీత విపరిణామాలే అకాల వర్షాలకూ, వరదలకూ కారణమని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే ఈ సమస్యను ఎదుర్కోవటానికి ఒకరు ఒక ప్రాంతంలో తగు చర్యలు తీసుకున్నంత మాత్రాన పరిష్కారం దొరుకదు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన తీవ్ర మార్పు లు కారణంగా ఏటా కష్టనష్టాలు పెరుగుతున్నా యి. గత 65 ఏండ్లలో దేశంలో వివిధ ప్రాంతా ల్లో వచ్చిన వరదల వల్ల సుమారుగా నాలుగు లక్ష ల కోట్ల నష్టం వాటిల్లిందని అధ్యయనాలు చెబుతున్నాయి. 2015 సంవత్సరంలోనే వరదలతో జరిగిన నష్టం 57 వేల కోట్లు. ఇందులో ఒక తమిళనాడులోనే 26 వేల కోట్ల నష్టం జరిగింది. 13 రాష్ట్రాల్లో వరదల్లో 15 వందల మంది చనిపోయారు. వరదల పరిస్థితి ఇలా ఉంటే 2019లో దేశవ్యాప్త రుతుపవన వర్షపాతాన్ని పరిగణనలోకి తీసుకుంటే గత 25 ఏండ్లలో ఎన్నడూ లేనంత వర్షాభావ పరిస్థితులున్నాయి. సముద్ర తీర నగరాలు చెన్నై, ముంబాయి నగరాలు క్రమం తప్పకుండా వరద బీభత్సానికి బలవుతున్న తీరు చూస్తున్నాం. ఏటా ఈ రెండు నగరాల్లో ఆరు బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతున్నది. వరద బీభత్సాలకు ప్రకృతి వైపరీత్యాలే కారణమైనప్పటికీ మానవ తప్పిదాల పాత్ర కాదనలేం. విచక్షణ రహితంగా అడవుల నరికివేత, వాతావరణంలోకి విచ్చలవిడిగా వదులుతున్న కార్బన్‌డై ఆక్సైడ్ వాయువుల కారణంగా భూతాపం నానాటికీ పెరిగిపోతున్నది. ఈ విపరీత విపరిణామాలే అకాల వర్షాలకూ, వరదలకూ కారణమని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే ఈ సమస్యను ఎదుర్కోవటానికి ఒకరు ఒక ప్రాంతంలో తగు చర్యలు తీసుకున్నంత మాత్రాన పరిష్కారం దొరుకదు. రుతుపవనాలు, వాతావరణ సమస్యలు స్థానికం కాదు. ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాలు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి. వాతావరణ కాలుష్యానికి ప్రధాన కారణమైన అమెరికా, చైనాలు, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు చిత్తశుద్ధితో వ్యవహరించినప్పుడే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. రాష్ట్రంలో గతవారం రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ వానకాలంలో వివిధ పంటలు సాగవుతున్నాయి. వరి, మక్కజొన్న, పత్తి లక్షలాది ఎకరాల్లో సాగవుతున్నాయి. వీటిలో వరి కోతకు వచ్చిన దశలో ఈ అకా ల వర్షాలకు వరిపంట నష్టం జరిగి దిగుబడిలో సగానికి సగం తగ్గిపోయే పరిస్థితి ఏర్పడింది. అలాగే పత్తి పంటలోనూ తీవ్రంగా నష్టపోయింది. ఈ క్రమంలోనే కంది, పెసర, సోయాబిన్ తదితర పంట ల్లో కూడా దిగుబడిలో నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.

## గందరగోళంగా నాలుగో వార్డు గ్రామసభ



మధురవాడ, మహా విశాఖ నాలుగో వార్డు పరిధి పిఎం పాలెం లోని అవంతి ఫంక్షన్ హాల్ లో మంగళవారం అధికారులు గ్రామ సభ నిర్వహించారు. సిఓ విజయలక్ష్మి, స్థానిక వైసిపి నాయకులు ఆధ్వర్యంలో వార్డు వాలంటీర్ల సహకారంతో నిర్వహించిన గ్రామ సభ గందరగోళం నడుమ మామ అనిపించారు. సొంత ఇంటి కోసం అర్జీదారులు దరఖాస్తుల తో భారీగా హాజరు కావడంతో గందరగోళం వాతావరణం నెలకొంది. వార్డు వాలంటీర్ల నియామకాలు జరిగి రెండు నెలలు గడుస్తున్నా సుమారు పన్నెండు వందల మంది పక్కా ఇళ్ల కోసం బారులు తీరడంతో వాలంటరీ ల తీరు పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అర్హులైన వారిని గుర్తించాలని వార్డు వాలంటీర్లకు తెలియజేసిన విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గడప గడపకి తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని సదుద్దేశంతో నియమించిన వాలంటీర్లు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అన్ని అర్హతలు ఉన్న తమ పేర్లను నమోదు చేయడం లేదని చిత్తశుద్ధితో పని చేయాల్సిన వాలంటీర్లు పై ధ్వజమెత్తారు. చివరకు వైసిపి నాయకుల చొరవతో కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. కార్యక్రమంలో వైకాపా నాలుగోవ వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, గాదె రోసి రెడ్డి, పోతిన ఎల్లాజీ,పోతిన శివ, రమణ, మహిళా నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వై.ఎస్.ఆర్ స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీకు జిల్లా జట్టు ఎంపిక

- హోరాహోరీగా సాగిన జిల్లాస్థాయిపోటీలు
- బంగారు పథకాలు సాధించిన క్రీడాకారుకు రాష్ట్ర జట్టులో చోటు
- త్వరలో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీకు హాజరు




శ్రీకాకుళం : నగరంలో గల టౌన్ హాల్‌లో మంగళవారం జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 బాలబాలికల తైక్వాండో స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ మండలానుంచి 200 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ముందుగా ఈ పోటీను జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.రాజారావు ప్రారంభించారు. ఈ పోటీల్లో బంగారం పథాకం సాధించిన క్రీడాకారును రాష్ట్ర జట్టుకు ఎంపికచేసారు. త్వరలో జరిగే ఈపోటీల్లో క్రీడాకాయి తలపడతారని స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె.రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు తైక్వాండోలో చూపిన ప్రతిభ అందరినీ అలరించిందని పాఠశాల స్థాయినుంచే విద్యార్థు తైక్వాండలో శిక్షణ పొందితే జాతీయ స్థాయిలో రాణిస్తారని ఆయన అన్నారు. బాలికల ఆత్మరక్షణకు తైక్వాండో విద్య అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తె%క్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తైక్వాండో శ్రీను, పిఇటిలు పైడి సునీత, డి.భవాని,బి.పుష్పలత,రాజేశ్వరి తోపాటు తైక్వాండో శిక్షకులు , డి.లక్ష్మణ్, మజ్జి గౌతమ్, పి. నవీన్, ఎ. సతీష్, వైశ్యరాజు మదన్ , బిర్లా శ్రీచిత్ , ఎన్.శేఖర్ తదితరులు పాల్గొని ఈ పోటీకు రిఫరీలుగా వ్యవహరించారు.

## రహదారుల మరమ్మతులకు చర్యలు

శ్రీకాకుళం : జిల్లాలోని రహదారుల మరమ్మత్తులకు చర్యలు చేపడుతున్నట్లు రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీరు కె.కాంతిమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం మండలంలోని పలు రహదారుల మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు ఎస్.ఇ. తెలిపారు. మంజూరైన నిధులతో ఆదివారం పేట కొత్తరోడ్డు, రాగోలు, వాకలవలస, చింతాడ మీదుగా ఆమదాలవలస వెళ్ళే రోడ్డును బాగుచేయడం జరుగుతుందని చెప్పారు. మరియు రాగోలు నుండి గూడెం మీదుగా చాపురం, తండెంవలస, అలికాం రోడ్డు, పొన్నాం నుండి బట్టేరు, నైర మీదుగా అలికాం వెళ్ళే రోడ్డు, కునుకుపేట నుండి పీజీ పేట వరకు వెళ్ళే రోడ్లను సైతం మంజూరైన నిధులతో మరమ్మత్తులు చేపడతామన్నారు. ఇచ్ఛాపురం మండలంలోని హరిపురం జంక్షన్ నుండి బిర్లంగి తోటూరుకు వెళ్ళే రోడ్డు మరమ్మతులకు రూ.200.00 లక్షల అంచనాలతో ఛీఫ్ ఇంజనీరు వారికి అంచనాలను పంపడం జరిగిందని, అంచనాలు మంజూరైన వెంటనే రహదారి మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. కంచిలి మండలంలోని ఎం.ఎస్.పల్లి-బైరిపురం రహదారి మరమ్మతులకు రూ.30.00 లక్షలతో టెండర్లను పిలవడం జరిగిందని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. మరమ్మత్తులకు గురి అయిన రోడ్లను బాగు చేసి ప్రజలకు రహదారి సౌకర్యాన్ని కలిగించడానికి చర్యలను తీసుకోవడం జరుగుతున్నదని ఎస్.ఇ. ఆ ప్రకటనలో వివరించారు .

## రెండు గ్రామ పంచాయతీలకు జాతీయ అవార్డులు

శ్రీకాకుళం: జిల్లాలోని రాజాం మండలం పొగిరి గ్రామ పంచాయతీ, గార మండలం శ్రీకూర్మం గ్రామ పంచాయతీ జాతీయ స్థాయి అవార్డులకు ఎంపికయ్యాయి. ఈ నెల 23వ తేదీన న్యూఢిల్లీలో జరగనున్న పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈ అవార్డులను స్వీకరించనున్నారు. కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సశక్తికరణ్ పురస్కార్, నానాజీ దేశ్ ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామ సభ పురస్కార్, చైల్డ్ ఫ్రేండ్లీ గ్రామ పంచాయత్ అవార్డులకు గ్రామ పంచాయతీలను ఎంపిక చేస్తుంది. ఇందులో భాగంగా 2019 సంవత్సరానికి పొగిరి గ్రామ పంచాయతీని దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సశక్తికరణ్ పురస్కార్ కు ఎంపిక చేయగా, నానాజీ దేశ్ ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామ సభ పురస్కార్ కు శ్రీకూర్మం పంచాయతీని ఎంపిక చేసింది. 2017-18 సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా తీసుకుని ఆ సంవత్సరంలో గ్రామ పంచాయతీలు చేపట్టిన పనులను విశ్లేషించి పురస్కారాలకు ఎంపిక చేసింది.

## మహాత్మ గాంధీ సేవలు అనిర్వచనీయం




విశాఖపట్నం : దేశంలో మహాత్మ గాంధీ చేసిన సేవలను ఎన్‌సియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశం మొత్తం తెలియజేస్తామని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ శైలజానాథ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లు ఒకప్పుడు గాడ్సేను పొగిడిన వాళ్ళు గుడి కట్టించాలని భారతరత్న ఇవ్వాలని అన్న వాళ్లు ఈ రోజు మహాత్మా గాంధీ సంకల్ప యాత్ర స్వచ్ఛభారత్ అనటం ఆశ్చర్యంగా ఉందని దేశానికికి స్వాతంత్రం తెచ్చిన దేశ నాయకులను గౌరవించి వారి విలువైన నిలబెట్టిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ అని ఈ రోజు బిజెపి వాళ్ళ పాలనలో మళ్లీ అయిదేళ్ల అభివృద్ధి కుంటుపడిందని అలాగే రాష్ట్రంలో జగన్ వరాలు కోసం రాష్ట్రం అభివృద్ధిని విడిచి పెట్టి బిజెపితో జతకడుతున్నారని గత ప్రభుత్వంలో చంద్రబాబు లాగా చేసి బిజెపి వారి చేతిలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా అభివృద్ధి చెయ్యలెదు అని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ గుర్తుంచుకోవాలని తెలియజేశారు.

కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి ఆల్ ఇండియా ఎస్ఎస్ యుఐ రాష్ట్ర ఇంచార్జ్ అనులేక యడ్ల ఆదిరాజు సంకు వెంకటే శ్వరరావు, వేగి వెంకటేష్, గొంప గోవింద్, వనపర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.




దక్షిణ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తక్షణమే పరిష్క రించాలని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 15, 31, 44 వార్డులలో దొండపర్తి పరదేశమ్మ ఆలయం వద్ద ఈ ప్రజాదర్బార్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అల్లూరి సత్యానారాయణరెడ్డి, 31వవార్డు నాగేంద్ర, 44వవార్డు ఇరోతి చిన్నకుమార్, లక్ష్మి శివప్రసాద్, శంకరరావు, కోటేశ్వరరావు, రమణారావు, కోటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జీవీఎంసీ జోన్-2 పరిధిలోని 15వ వార్డు కుమ్మర వీది, బాల్వాడి భవనంలో జీవీఎంసీ యూ.సి.డి డిపార్ట్మెంట్- హెసింగ్ అలాట్మెంట్ నిమిత్తం బ్యాంక్ డి.డి కట్టిన అర్హులైన అభ్యర్థుల జాబితాలో పేర్ల నమోదు కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ మంగళవారం విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి వార్డ్ వాలంటీర్స్ ద్వారా హౌసింగ్ వెరిఫికేషన్ చేయించిన జాబితాను ప్రతీ వార్డులో ప్రచురించిన పిదప, చాలా వరకు బ్యాంక్ డి.డి. కట్టిన వారి పేర్లు నమోదు కాకపోవ డంపై ప్రజాదర్బాలో అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు.


## ఖేల్ ప్లే రమ్మి బ్రాండ్ అంబాసిడర్‌గా కాజల్ అగర్వాల్

విశాఖ సిటీ : ఆన్ లైన్ గేమింగ్ ప్లాట్ ఫామ్ ఖేల్ ప్లే రమ్మి గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆన్ లైన్ గేమింగ్ లోనే విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చింది. తాజాగా ఖేల్ ప్లే రమ్మి సంస్థ తో స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తో చేతులు కలిపింది. ఇకపై ఖేల్ ప్లే రమ్మికి కాజల్ బ్రాండ్ అంబాసిడర్ గా ప్రమోట్ చేయనుంది. కాజల్ ఎంట్రీతో ఖేల్ ప్లె సంస్థకే మార్కెట్లో ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది.

ఈ సందర్భంగా హెడ్ ఆఫ్ మార్కెటింగ్ ఖేల్ గ్రూప్ కు చెందిన శ్రీ చైతన్య సలుంకే మాట్లాడుతూ, కాజల్ ని మా సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా ఎంపిక చేసుకోవడం సంతోషంగా ఉంది. మా బ్రాండ్ పట్ల మార్కెట్లో మరింత అవహగాహన పెరుగుతుంది. గేమ్ అభివ ృద్ధికి ఆమె ఎంతో తోడ్పడుతున్నారు. గేమ్ పట్ల అభిరుచిగ ల వారంతా మరింత అనుబంధం ఏర్పరుచుకుంటారు. ఈ గేమ్ నైపుణ్యతతో పాటు, వినోదం, థ్రిల్ ని అందిస్తుంది. రమ్మి భారతదేశంలోనే నెంబర్ స్థానంలో కొనసాగుతుంది. కాజల్ రమ్మి పట్ల మంచి ఉత్సాహాన్ని చూపిస్తారు. ఆమె ఎంట్రీతో గేమ్ మరింత ముందుకు వెళ్తుందని ఆశిస్తున్నాం అన్నారు.

బ్రాండ్ అంబాసిడర్ కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, రమ్మి ఆటను అందరిలాగే నేను బాగా ఇష్టపడతాను. ఖాళీ సమయంలో రమ్మి ఆడుతుంటాను. ఇప్పుడు ఈ గేమ్ లోనేను భాగం కావడం సంతోషంగా ఉంది. ఈ గేమ్ ఆన్ లైన్ లో మంచి స్థానంలో ఉంది. కేపీఆర్ ప్రధాన లక్ష్యం. రమ్మిని వరల్డ్ వైడ్ చేయడం. ఇండియాలోనే నెంబర్ స్థానంలో ఉంది. రానున్న రోజుల్లో, ఈ డిజిటల్ యుగంలో రమ్మికి మరింత ఆదరణ దక్కుతుండనడంలో సందేహం లేదు అని అన్నారు.

డిజిటల్ ప్లాట్ ఫాం ద్వారా కేపీఆర్ నవతరాన్ని మరింత ప్రోత్సహిస్తుంది. 2023 నాటికి భారతదేశపు ఆన్ లైన్ గేమింగ్ పరిశ్రమ 11900 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించనుందని అంచనా. ప్రస్తుతం 22 శాతం సీజీఏఆర్ ను ఇది నమోదు చేస్తుందని కేపీఎంజీ నివేదిక ద్వారా తెలుస్తోంది. దీన్ని మరింత వ ృద్ధి చేస్తూ, ఖేల్ ప్లే రమ్మి లో 30 లక్షల వినయోగదారులు డేటా బేస్ గా ఉంది. తమ ప్లేయర్లతో అనుసంధానిం చడంతో పాటు, 10,13,21 మరియు 27 కార్డుల రమ్మి అయినటి వంటి పుల్, పాయింట్స్ డీల్ అవకాశాన్ని కల్పిస్తుంది. ఖేల్ ప్లే రమ్మి ప్లాట్ ఫాం వేదిక వెనుక ఉన్న ఆలోచన కస్టమైజేషన్. దీనిలో భాగంగా స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు ఉన్న వారిపైనే ద ృష్టి పెట్టిందని తెలిపారు. శ్రీ సులంకే ఇంకా మాట్లాడుతూ, అనుసంధానిత, భాత్యతయుతమైన గేమింగ్ అనేవి ఆన్ లైన్ రమ్మి స్పేస్ లో కీలకమైన తోట్పాడుదారుల. కేపీఆర్ ఈ రెండు అంశాల్లోనూ , సురక్షిత పేమెంట్ గెట్ వేలతో విప్లవాత్మకమైన ఆఫర్లు మరియు టోర్నమెంట్లను అందిస్తుంది. భారీ ఎత్తున జరిగే టోర్న మెంట్లలలో భాగంగా ఇతర ఆటగాళ్లతో కనెక్ట్ అయ్యే అవకాశం కల్పిస్తుంది అని అన్నారు. రమ్మి ప్రియులు తరుచుగా గేమింగ్ వైబ్ సైట్లను విభిన్నమైన రమ్మి వేరియంట్స్ కోసం చూస్తుంటారు. ఆర్థికల వావాదేవీలు, ప్రొఫైల్ పూర్తిగా సురక్షితంగా ఉండాలని చూస్తుంటారు. అలాగే కార్డ్ గేమ్ లను ఉచితంగా, నగదు రూపంలో పొందాలని కోరుకుంటారు. అలాంటి ప్రయోజనలన్నీ ఖేల్ ప్లే రమ్మి వెబ్ సైట్ , యాప్ నందు అందుబాటులో ఉంటాయి. రమ్మి ఆడేవారంతా తమ పేర్లను వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలి. ఈ వెబ్ సైట్ ఆటగాళ్లకు బోనస్ అందించడంతో పాటు, ఫెయిర్ ప్లే, గేమ్స్ 24/7 టోర్ని తో పాటు మరెన్నో అవకాశాలు కల్పిస్తోంది. అత్యుత్తమ్మ రమ్మి ఆస్వాదించడానికి https://www.khelplayrummy.comచూడొచ్చు.


## డెంగూ, మలేరియా వ్యాపించకుండా అన్ని చర్యలు



విశాఖపట్నం : నగరంలో మలేరియా, డెంగూ వ్యాపించకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జి.వి.యం.సి. కమీషనర్ డా జి.సృజన పేర్కొన్నారు. ఒకటవ జోన్ 1వ వార్డు, 5వ వార్డులలో మంగళవారం పర్యటించి డెంగు జ్వరగ్రస్తుల గృహాలను సందర్శించి పరామర్శించారు. ఒకటవ వార్డు పైనాపిల్ కాలనీ 5వ వార్డు నగరంపాలెం రోడ్డు భూమాత శివాజీ పేలస్ శివశక్తినగర్‌లో గృహాలను సందర్శించి దోమల ఉత్పత్తి, వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటిలో, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చేసుకోవాలని, మూడు రోజులకు ఒకసారి డ్రైడే పాటించాలని కోరారు. పనికిరాని వస్తువులను ఎప్పటికప్పుడు తొలగించాలని, మనీప్లాంట్, ఖాళీ కొబ్బరి బొండాలు, ఫ్రిజ్ వెనుక పరిశీలించి దోమల లార్వాలుంటే తొలగించాలని సూచించారు. జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్ళి, రక్త పరీక్ష చూసుకోవాలని పేర్కొన్నారు. మలేరియా బృందాలు గృహాలు సందర్శిస్తున్నది లేనిది అడిగి తెలుసుకొని స్టెన్సిలింగ్ లను పరిశీలించారు. మలేరియా బృందాలు అన్ని గృహాలను సందర్శించాలని, వ్యాధి సోకిన గృహంలో యాక్టివ్ సర్వయిలెన్స్, ఆ ఇంటికి చుట్టు ప్రక్కల 400 మీటర్ల పరిధిలో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేపట్టాలని ఆదేశించారు. ఆరిలోవ పైనాపిల్ కాలనీలోని అన్ని బ్లాకులకు స్ప్రేయింగ్ చేయించాలని ఆదేశించారు. వ్యాధిరహిత ఆరోగ్య విశాఖకు దోహద పడాలని ఆకాంక్షించారు. తొలుత కార్ షెడ్, పిలకవానిపాలెం రోడ్డు వెడల్పు సమస్యను చైతన్య జూనియర్ కాలేజి, సత్యరత్నరెసిడెన్సీ వద్ద పరిశీలించి టెండరు పూర్తయితే పనులు చేపట్టాలని ఆదేశించారు. పర్యటనలో సి.యం.ఓ. హెచ్ డాఏ. హేమంత్ జోన్-1 కమీషనర్, పి.రాము, ఏ.సి.సి. హరిదాసు, ఏ.యం.ఓ. హెచ్ డా యస్. జయరాం, వార్డు స్పెషల్ ఆఫీసర్, మలేరియా బృందాలు పేర్కొన్నారు.

రోజుకి రూ. 25/-
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**CHANGE OF NAME**

I, YIDALA RAMA MURTHY (Old Name) S/o. YIDALA SRI RAMA CHANDRA MURTHY Residing at D.No. 50-22-12/1/1, Flat No.202, Sri Balaji Residency, TPT Colony, Seethammadhara, VISAKHAPATNAM-530013. Changing my name from YIDALA RAMA MURTHY (Old Name) to YIDALA RAMA MURTY (New Name)

## గుండుపాల విద్యార్ధుల ఎంపిక

గొలుగొండ : రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీ లకు గుండుపాల విద్యా ర్థులు ఎంపికైనట్లు హెచ్ఎం జనార్ధన్ తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన ఇ.బాలత్రిష, ఎం.హరి నాథ్ అండర్ 17 విభాగంలో ఎంపికై ఈ నెల 27న అనంత పురంలో జరిగే పోటీ లకు అర్హత సాధించినట్లు చెప్పారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింటు దొవారి రామచంద్రరావు S/o.లేటు రాజారావుగారిచ్చిన భోగట్టాపై...

నా క్లయింటు తేది 01-08-2015న గాజువాకకు చెందిన ప్రైవేట్ ఫైనాన్సియర్ AVS సత్యన్నారాయణ వద్ద నుండి కేటరింగ్ వ్యాపారము నిమిత్తం తన వేలుముద్ర వేసిన ఖాళీ ప్రామిసరీ నోటును సెక్యూరిటిగా ఇచ్చి లక్ష రూపాయలను అప్పుగా తీసుకుని దానిపై నెలకు నూటికి పదిరూపాయలు చొప్పున సెప్టెంబర్ 2015 నుండి ఆగస్టు 2019 వరకు అనగా 48 నెలలకు రూ॥ 4,80,000/-లను వడ్డీగా చెల్లించియున్నారు.

సెప్టెంబరు 2019 నుండి నా క్లయింటు యొక్క కేటరింగ్ వ్యాపారము సరిగ్గా లేనందున వడ్డీ కట్టనందుకు సదరు ఫైనాన్షియర్ AVS సత్యన్నారాయణగారు మరలా నా క్లయింటు వేలుముద్ర వేయించి ఇంకొక ఖాళీ తెల్లపేపరును పొందియున్నారు.

సదరు AVS సత్యన్నారాయణగారు నా క్లయింటు వద్ద నుండి తీసుకున్న సదరు ఖాళీ ప్రామిసరీ నోటును, తెల్ల పేపరును, ఆధారంగా చేసుకొని నా క్లయింటు పై తప్పుడు కేసులు వేస్తానని బెదిరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు.

సదరు నా క్లయింటు వేలుముద్రలు గల ఖాళీ ప్రామిసరీ నోటు మరియు ఖాళీ తెల్లపేపరును ఆధారంగా చేసుకొని సదరు AVS సత్యన్నారాయణగాని, మరి ఏ ఇతరులు అయిన నా క్లయింటు పై కేసులు వేస్తే, అవి తప్పుడు కేసులే అలాంటి తప్పుడు కేసులు నా క్లయింటును బందింపజాలవనియు అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే హక్కు నా క్లయింటుకు వున్నదనియు, ఇందుమూలంగా ప్రజా యావన్మందికి ఈ బహిరంగ హెచ్చరిక ప్రకటన ద్వారా తెలియజేయటమైనది.

Visakhapatnam
Dt. 19-10-2019

Ch.Kannayya
Advocate
Visakhapatnam

## పెదగరువు నుండి మత్యపురం వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి
### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కిలో సురేంద్ర డిమాండ్


పెదగరువు మత్యపురం వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జిని పరిశీలిస్తున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కిలో సురేంద్ర మరియు గ్రామ ప్రజలు

అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం హుకుంపేట, మండలంలోని పెదగరువు నుండి మత్యపురం నకు వెల్లే రహ దారిలో ఉన్న బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు కిల్లోసురేంద్ర డిమాండ్ చేశారు. గత నెలలో భారీ వర్షాలకు బ్రిడ్జి కుప్పకూలింది.అప్పుడునుంచి ప్రభుత్వ అధి కారులు బ్రిడ్జి ప్రక్కనుండి వాహనాలు వెళ్లటకు తాత్కాలికంగా రోడ్ వేశారు.ఆరోడ్డు నుండి వాహనాలు రాకపోకలు జరిగేవి. గతవారం పడిన బారీవర్షాలకు తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు కూడా కొట్టుకు పోయింది. రోడ్డు పోయినందువలన ఆయా ప్రాంత వాసులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అనా రోగ్యంతో బాధపడేవారికి అంబులెన్స్ రాలేని పరిస్థితి. బ్రిడ్జి పూర్తిగా నిర్మాణం అయ్యేదాక బ్రిడ్జి ప్రక్కన తాత్కాలికంగా రోడ్ నిర్మించి రవానా సదుపాయం కల్పించ వలసింది.గా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా డిమాండ్ చేయ డమైనది. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొ న్నారని విజయభాను ప్రతినిధితో తెలిపారు.

## డోలిమోతలపై స్పందించి... శిశు మరణాలు ఆపండి
### - సీపీఎం నేత వెంకన్న డిమాండ్



దేవరాపల్లి : విశాఖ ఏజన్సీ లో డోలిమోతలపై స్పందించి, శిశు మరణాలు ఆపేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసు కోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం డోలిమోత పై దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి ప్రసవం అయిన కాకర మీనాక్షి అనే బాలింతను వెంకన్న మంగళవారం పరామర్శించి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆధునిక యుగంలో డోలి మోతలు గిరిజనలకు తప్పలేదన్నారు. దీనికి ఇంతటితో స్వస్తి పలికి, ఏజన్సీ ప్రాంతాల్లో పటిష్టమైన చర్యలకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. అంతే తప్ప ఆంధ్ర ప్రదేశ్ ను శిశుమరణఆంధ్రప్రదేశ్ గా మార్చొద్దని కోరారు. గిరిజన ప్రాంతాల్లో ఇటీవల శిశు మరణాలు పెరిగి పోయాయన్నారు. అనంతగిరి మండలంలోనే గడిచిన మూడు రోజుల్లో ఇద్దరు శిశువులు మృతి చెందారన్నారు. ఇదే మండలంలో రెండు నెలలలో 14 మంది శిశువులు మరణించారన్నారు. దీనిపై వైద్య. ఆరోగ్య శాఖ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేదంటే ఏజన్సీ వ్యాప్తంగా భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెంకన్న హెచ్చరించారు.

## భారత్‌కో జానో క్విజ్ పోటీలు

విశాఖపట్నం : భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగరశాఖ ఆధ్వ ర్యంలో జిల్లా స్థాయిలో అక్కయ్యపాలెంలో గల వాగ్దేవి స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులలో దాగి వున్న జ్ఞాన ప్రతిభను వెలికితీసేందుకు గానూ 33వ భారత్‌కో జానో క్విజ్ పోటీలను ఈ నెల 25వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నాము. ఈ పోటీలలో ప్రభుత్వ మరియు ప్రవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవచ్చును. 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే పాల్గొనాలి. ఈ పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు ఈ దిగువ సెల్ నెంబర్లకు 9849582405, 9246622563 సంప్రదించవలెను. లేనియెడల నేరుగా అక్కయ్యపాలెం వాగ్దేవి స్కూల్‌లో మీరు పాల్గొంటు న్నట్లుగా మీ పాఠశాల తరుపున దరఖాస్తును ఈ నెల 24వ తేదీ లోపుగా అందివ్వగలరు.

## సంగీతానికి ప్రాణం సామవేదం
### విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం



విశాఖపట్నం : శ్రీశ్రీ సాయి సరిగమప లలితకళా తోరణం కార్య క్రమంలో భాగంగా ఎన్ఎంసిహెచ్ స్కూల్, టీపీటీ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం నందు విద్యార్థులకు వేదాల సారాలను...శాస్రీయ సంగీతం యొక్క ప్రాముఖ్యతని... సంగీతానికి ప్రాణం సామవేదం మొదలగు విషయాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శాశ్రీయ సంగీత ప్రాముఖ్యత. ..వాగ్గేయ కారుల గొప్ప తనం సవివరంగా వివరిస్తూ... త్యాగరాజు... భక్త రామదాసు కీర్తనల ప్రాముఖ్యత. .వాటి శిక్షణను ఇవ్వడం జరిగినది. .కార్యక్రమంనకు పూర్తి సహాయ సహకారాలను అందించిన ఉపాధ్యాయులకు విద్యార్థినీ, విద్యార్థులకు హృదయ పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతూ. ....మీ హర్ష

## ఆత్మ విశ్వాసం, సేవాతత్పరత వంటి లక్షణాలు ఎస్‌సిసి విద్యార్థులకు అలవడతాయి
### జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ ఆర్.కె.సింగ్



పెద్దాపురం : ఆత్మ విశ్వాసం, సేవా తత్పరత వంటి లక్షణాలు ఎస్ సిసి విద్యార్థులకు అలవడతాయని జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ ఆర్.కె.సింగ్ తెలిపారు.స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో గత 11 రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక జాతీయ సమన్వయ శిబిరం ముగింపు రోజైన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ ఆర్.కె సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ సిసిస్ క్యాడెట్ లతో మాట్లాడుతూ కష్టపడే తత్వం,తోటివారికి సాయపడటం,క్రమశిక్షణ క్యాడేట్ ల ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. శారీరక ధారుడ్యం, దేశభక్తి ఎస్ సిసి ద్వారా కలుగుతుందని తెలిపారు. ఈ దేశ సంపద,దేశ అభివృద్ధిలో, మాతృభూమి పరిరక్షణలో యువతదే కీలక పాత్ర అని అన్నారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు నాగాలాండ్ నుండి ముంబై వరకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్యాడెట్ లను ఆయన అభినందించారు. ఈ శిబిరంలో పాల్గొనడం వల్ల వివిధ రాష్ట్రాల ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలలో పంచుకున్నారని తెలిపారు. అన్ని రాష్ట్రాల నుండి వచ్చిన ఎస్ సిసి క్యాడేట్లు నిర్వ హించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. అనంతరం శిబిరంలో నిర్వహించిన పోటీలలో గెలు పొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు ఎస్ సిసి క్యాడెట్ ల వందన స్వీకరణ మేజర్ జనరల్ ఆర్.కె.సింగ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్ సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ కె.వి.శ్రీనివాస్, 18 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ సందీప్ సింగ్,క్యాంప్ డిప్యూటీ కమాండర్, 19 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ లీలాధర్, వివిధ రాష్ట్రాలకు చెందిన ఎస్ సిసి ఆఫీసర్లు,పిఐ స్టాప్, సివిల్స్ స్టాప్,నవోదయ ప్రిన్సిపల్ ముని రామయ్య, ఎస్ సిసి క్యాడేట్లు, తదితరులు పాల్గొన్నారు.

## పీజీ పరీక్షల డీన్‌గా రవీంద్రబాబు
### అభినందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి


ఉత్తర్వులను స్వీకరిస్తున్న ఆచార్య జి.వి రవీంద్ర బాబు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం పీజీ పరీక్షల డీన్‌గా ఏయూ గణిత శాస్త్ర విభాగ ఆచార్యులు జి.వి రవీంద్ర బాబు నియమితులయ్యారు. మంగళవారం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి రవీంద్రబాబు ఉత్తర్వులను స్వీకరించారు. పీజీ పరీక్షలు, ప్రొఫిషనల్ కోర్సుల డీన్‌గా ఆచార్య రవీంద్రబాబు పదవీ బాధ్య తలను స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు సత్వరం, సకాలంలో ఫలితాలను అందించడం ఎంతో ప్రధాన మన్నారు. ఈ దిశగా ఉద్యోగులతో సమన్వయం చేస్తూ సమర్థ వంతమైన సేవలను వర్సిటీకి అందించాలని సూచించారు.

## ఘనంగా ముగిసిన ప్రత్యేక జాతీయ సమన్వయ శిబిరము (ఎస్.ఎన్.ఐ.సి)



పెద్దాపురం : ప్రత్యేక జాతీయ సమన్వయ శిభిరం (ఎస్.ఎన్.ఐ.సి.)-2019 ముగింపు సంబరాలు ఇక్కడ పెద్దాపురం జవహర్ నవోదయ విద్యా లయం నందు అత్యంత ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జి.ఓ.సి. (జనరల్ ఆఫీసర్ కమాండింగ్) మేజర్ జనరల్ ఆర్.కె.సింగ్ గారు విచ్చేసారు. ఈయన శిభిరంలోని క్యాడెట్ల ద్వారా గౌరవ వందనమును స్వీకరించి ముగింపు సంబరాలను ఆరంభించారు. ఆయన ప్రసంగంలో ఎన్.సి.సి. క్యాడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు, నాగాలాండ్ నుండి ముంబాయి వరకు వివిధ రాష్ట్రముల నుండి వచ్చిన క్యాడెట్లను అభినందించారు మరియు వారి కలయికలను కొనియాడారు. వారి ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలు ఈ జాతీయ స్థాయి శిభిరంలో పాలుపంచు కొన్నాయని అభినం దించారు. అన్ని రాష్ట్రములనుండి వచ్చిన ఎన్.సి.సి. క్యాడెట్లచే నిర్వహించిన ప్రదర్శనలు ప్రేక్షకులలో ఉ త్సాహాన్ని నింపి కను విందు చేశాయి. తదుపరి ముఖ్య అతిధి శిభిరంలోని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్య అతిధులతో క్యాడెట్లు విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎన్.సి.సి.గ్రూప్ కమాండర్ కల్నల్ కె.వి.శ్రీనివాస్, 18 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ సందీప్ సింగ్ గారు క్యాంపు డిప్యూటీ కమాండర్ గా, 19 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ లీలాధర్ క్యాంపు ట్రైనర్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. ఈ ముగింపు కార్యక్రమంలో కల్నల్ ఆర్.కె.ఎన్.మనే సేవా మెడల్ డి.యస్.్ర ట్రైనింగ్, కల్నల్ ఆర్.కె.వారా ఏ.ఒ. కాకినాడ ఎన్.సి.సి.గ్రూప్, లెఫ్టనెంట్ కర్నల్ రాణా కమాండింగ్ ఆఫీసర్ 3వ బాలికల ఆర్మి యూనిట్ గ్రూప్ కెప్టెన్ జి.యస్.రావు కమాండింగ్ ఆఫీసర్ 6 ఎయిర్ ఎన్.సి.సి. యూనిట్ కాకినాడ, ఎన్.సి.సి. ఆఫీసర్లు, పి.ఐ. స్టాఫ్, సివిల్ స్టాఫ్, కళాశాల ప్రతినిధులు క్యాడెట్లు పాల్గొన్నారు.

## కళాశాల, బస్‌స్టాండ్‌ల వద్ద మద్యం షాపులు తొలగించాలి - ఎస్ఎఫ్ఐ
### - ఎస్సై మురళీమోహన్‌కు వినతి పత్రము సమర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గంగా సూరిబాబు



అన్నవరం : తూ.గో.జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ శంఖవరం మండం కమిటీ ఆధ్వర్యంలో అన్నవరం శివారు ఆరంపూడిలో గల డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏపియస్ ఆర్టీసి రిక్వెస్ట్ స్టాప్ వద్ద ప్రభుత్వ మద్యం దుకాణం పెట్ట వద్దని కోరుతూ అన్నవరం ఎస్సై మురళీమోహన్ గారికి వినతి పత్రము ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యమ్.గంగా.సూరిబాబు మాట్లా డుతూ అన్నవరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న శ్రీ సత్యదేవ డిగ్రీ కళాశాలలో సుమారు 20 గ్రామాల నుండి 500 మంది విద్యార్థిని, విద్యార్థులు వచ్చి ఇక్కడ విద్యను అభ్యసిస్తు న్నారని, వీరంతా తమ,తమ గ్రామాల నుండి వివిధ బస్సులలో కళాశాలకు వచ్చి వెళ్లుచున్నారు.అయితే కళాశాలకు దగ్గరలో ఉన్న గౌరీ కళ్యాణ మండపం దగ్గరలో ఉన్న ఏపియస్ ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఉదయం మరియు సాయంత్రం విద్యార్థులు అక్కడ నుండే తమ యొక్క ప్రయాణమును కొన సాగిస్తున్నారు. అలాగే ఆ రిక్వెస్ట్ స్టాప్ వద్ద ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులకు గురి అయ్యే అవకాశం ఉందని,కావున ఈ మద్యం దుకాణంను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మురళీమోహన్ సానుకూలముగా స్పందించి తక్షణమే ఆబ్కారీ అధికారులకు తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎమ్.గంగా సూరిబాబు, సహాయ కార్యదర్శి డి.ఆనంద్ మరియు జిల్లా నాయకులు వి.చిట్టిబాబు, బి.శివరాజు,దేవీశ్రీ ప్రసాద్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న టీడీపీ 72వవార్డు ఉపాధ్యక్షుడు లంక సత్తిబాబు



సింహాచలం : వైసీపీ గూటికి టీడీపీ 72 వ వార్డు ఉపాధ్యక్షుడు లంక సత్తిబాబు సోమ వారం రాత్రి తన అనుచరులతో మరియు 72 వ వార్డు నాయకులతో మంత్రి ముత్తం శెట్టి మరియు గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో చేరగా మంత్రి కండువా కప్పి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో 72 వ వార్డు అధ్యక్షుడు 72వ వార్డు వైకాపా అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, నడింపల్లి ఆంజనేయరాజు గంట్ల కిరణ్, ఎర్ర వరంబాబు, కర్రి సత్తిబాబు, దాసరి కనక రాజు, రచ్చ ఆనంద్ వర్మ కిషోర్ రెడ్డి మంథా కళిబాబు ఇతర వైసీపీ నాయ కులు అయనవెంట ఉన్నారు.

## ప్రమాదకరంగా కాలిబాట వంతెన

దేవరాపల్లి : దేవరాపల్లి సమీపంలో శారదా నది పై వరద నీటి కోతకు గురైన కాలిబాట వంతెన ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ వంతెన మీదుగా సుమారు కొన్ని వందల గిరిజన గ్రామాలకు రాకపోకలు సాగిస్తారు. కొందరు దాని పై నుంచి ప్రమాదకర పరిస్థితుల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తారు. సోమవారం సాయంత్రం అటుగా వెళుతున్న ఒక లోడు లారీ ప్రమాదవశాత్తు అందులో కూరుకుపోవడం వలన అక్కడ జనం నానా ఇబ్బందులు పడి చివరకు ప్రొక్లయిన్ సహాయంతో ముందుకు నెట్టి అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఇలా తరచూ ప్రమాదాలకు గురి అవుతున్న, అధికారులకు కనీసం ఈ రహదారి కష్టాలు పట్టకపోవడం చాలా బాధాకరం అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఈ కాలిబాట వంతెన లేక బ్రిడ్జి నిర్మాణ పనులు సకాలంలో చేపట్టాలని పలువురు గిరిజన సంఘాల నాయకులు స్థానిక గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# వేళాపాళా లేని ఆర్టీసీ బస్సుల రాకపోకలు

**- అధికారుల పర్యవేక్షణ లోపమా?**
**- సిబ్బంది నిర్లక్ష్యమా ?**
**- ఆర్టీసీ తీరుపై ప్రయాణికులు ఆగ్రహం**



దేవరాపల్లిలో ఆర్టీసీ బస్సుల కోసం ఎగబడుతున్న ప్రయాణికులు

దేవరాపల్లి : విశాఖపట్నం నుంచి దేవరాపల్లి కి వచ్చే 12డి, 55డి, 333డి ఆర్టీసీ బస్సుల రాకపోకలకు వేళాపాళా లేకుండా పోతుంది. కొంత కాలంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్న కనీసం పట్టించుకొనే నాధుడు కరువయ్యారు. ఇష్టారాజ్యంగా నచ్చిన వేళలో బస్సులు నడుపుతున్న ఆర్టీసీ అధికారుల తీరుపై ప్రయా ణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఇటు దేవరాపల్లి బస్సు స్టేషన్ వద్ద గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూస్తున్న ఫలితం కనిపించలేదని ప్రయా ణికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఎప్పుడు వస్తాయో.. ఎప్పుడు పోతాయో తెలియని దుస్థితిలో ప్రయాణికులు ఉన్నారు. వస్తే ఒకేసారి ఒకటి వెనక ఒకటి, పోతే ఒకేసారి గొలుసు బండిలా సాగుతున్నాయి. అందుకు ఆర్టీసీ అధి.కారుల పర్యవేక్షణ లోపమా లేక సిబ్బంది నిర్లక్ష్యమా అని ప్రయా ణికులు మండిపడుతున్నారు. దీనితో పాటు అనకాపల్లి, గాజువాక నుంచి వచ్చే బస్సులు తీరు కూడా ఇంతేనని వాపోతున్నారు. ఇదేమి టని ఆర్టీసీ సిబ్బందిని ప్రయాణికులు నిలదీస్తే, ట్రాఫిక్ జామ్, రోడ్లు గోతులు కారణంగా ఆలస్యం అవుతుందని చెబు తున్నారు. ఎప్పటికైనా సంబంధిత అధికారులు ఆర్టీసీ బస్సులు రాకపోకలపై దృష్టి సారించి కచ్చితమైన పనివేళలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం

**- వర్షాన్ని సైతం లెక్కచేయని బ్యాంకు ఉద్యోగులు సమ్మె**
**- అధిక సంఖ్యలో పాల్గొన్న ఉద్యోగులు**



విశాఖపట్నం : ఏఐబీఈఏ, బీఈఎఫ్ఐ బ్యాంకు యూనియన్లు సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక ఆంధ్రాబ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో అన్ని బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు. ధర్నాని ఉద్దేశించి ఆంధ్రాబ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకులు, శ్రీకాకుళం జిల్లా ఏఐబీఈఏ ఉద్యోగుల కో-ఆర్డినేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాలు ఖాతాదారుల భవిష్యత్‌పై చేటు కలిగించే స్థాయని, వాటిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంతకు ముందు ఎస్‌బీఐ లో దాని అనుబంధ సంస్థల విలీనం తరువాత ఎస్‌బీఐ లో ఎన్‌పీఏ లు మొట్టమొదటి సారిగా విపరీతంగా జరిగాయన్నది వాస్తవం. ఎస్‌బీఐ విలీనం తరువాత 6,950 శాఖలు మూతపడ్డాయి. 15వేల మంది ఉద్యోగులను బయటకు పంపించారు. బ్యాంకు ఆఫ్ బరోడాలో విలీనం తరువాత 500శాఖలు మూతపడడంతోపాటు 7వేలు మంది ఉద్యోగులు తొలగింపబడ్డారని అన్నారు. బ్యాంకింగ్ రంగం విస్తరణ కావాల్సిన తరుణంలో కుదింపు చేయడం మరింత ఆర్థిక మాన్యం పెరగడానికి తద్వారా ఆర్థిక సంక్షోభం పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఐబీఈఏ రాష్ట్ర కార్యదర్శి బెఫి, శ్రీకాకుళం జిల్లా నాయకులు ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రోగం ఒకటైతే రోగం ఇంకోదానికి ఇచ్చే చందంగా ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనాలను ఎన్‌పీఏ నిరర్థక ఆస్తులు కుంటుసాకుగా చూపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సనపల నర్సింహులు ఈ సమ్మెకు సీపీఐ పార్టీ పూర్తి మద్దతు తెలియజేసిందని, బడా పెట్టుడి దారులకు రాయితీలు ప్రకటించి రుణమాఫీ సౌకర్యాన్ని కల్పించడాన్ని తీవ్రంగా విమర్శించారు. బ్యాంకు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వ రంగ బ్యాంకుల ఖాతాదారులక భద్రత కల్పిస్తున్నారని చెప్పారు. బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయులు కా. గోపి, ఆఫీసర్స్ యూనియన్ నాయకులు కె. రమేష్, ఏఐటీయుసీ గౌరవాధ్యక్షులు చిక్కాల గోవిందరావులు సంఘీభావం తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, గిరిప్రసాద్, కరుణ, ఎన్ఎంకె రాజు, మోహనరావు, గణపతిరావు, ప్రశాంతి, బ్రహ్మాజీ, వాసుదేవ రావు, జయరాం, బాలచందర్, మురళీ, అప్పారావు తదితరులు పాల్గొని నినాదాలతో హోరెత్తించి సమ్మెను విజయవంతం చేశారు.

# నడిబజారులో నరకం - ప్రమాదాలతో పోరాటం
# గత పాలకుల నిర్వాకం



పెద్దాపురం : శతవర్షాల చరిత్ర కలిగిన పెద్దాపురం పట్టణ ప్రజలకు నడిబజారులో ప్రమాదంతో పోరాటం చేయడం దినచర్యలో ఒక భాగంగా మారిందని, అనాధి నుండి స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయం నుండి, వేములవారి సెంటరు వరకు, వ్యాపారులకు నిలయమైన 1 కి॥మీటరు గల మెయిన్‌రోడ్డు పరిస్థితి, నరకానికి మారుపేరుగ, ప్రమాదాలకు నిలయంగా మారినది. ఈ రోడ్డుకు ఇరుప్రక్కల వస్త్ర, కిరాణా, మందులు, సైకిళ్ళు, టైలరింగు, సెల్‌ఫోన్లు, బంగారు, బార్బర్, స్వీట్ స్టాల్స్, టివి రిపేరు మొ॥ 120 రకాల పలు వ్యాపార సంస్థల వ్యాపారులు జీవనోపాధి సాగిస్తున్నారు.

నియోజకవర్గ కేంద్రం, డివిజన్ కేంద్రం, న్యాయస్థానాలు, పోలీసు కార్యాలయాలు, పలు ఫ్యాక్టరీలు, విద్యాసంస్థలు, 32 ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ప్రజలు ఇక్కడ నివాసం వుంటున్నారు. నియోజకవర్గ పరిధిలో గల 28 గ్రామాల ప్రజలు నిత్యావసర సరకుల కొరకు, నిరంతరం పెద్దాపురం రాక తప్పని పరిస్థితి. ఈ మెయిన్ రోడ్డులో శ్రీ వెంకటేశ్వరస్వామి, కనక మహాలక్ష్మి దేవాలయాలు వుండడంతో, ముఖ్యంగా పర్వదినాలలో కుటుంబ సమేతంగా వచ్చేవారు. ఈ రోడ్డులోకి వెళ్లి తమ అవస ాలకు సంబంధించిన పనులు చక్కబెట్టడానికి భయపడుతున్నారు. ఒకవేళ తప్పనిసరి అయి వెళ్ళితే ఎక్కడ ప్రమాదాలు జరుగుతుందోనని భయపడడంతో వారు పడే అవస్థలు వర్ణనాతీతంగా మారాయి.

గత ప్రభుత్వ పట్టణ నాయకులు మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు, ప్రచారానికే పరిమితం అయ్యారు కాని, కళ్ళముందు కనబడుతున్న నరకాన్ని చూసి, పట్టించుకోకుండా, కాలక్షేపం చేయడం దురదృష్టకరమని వ్యాపారులు వాపోతున్నారు. పట్టణంలో అన్ని ప్రదేశాలు అభివృద్ధి చేశామని ప్రగల్భాలు పలికిన నాయకులు, ఉద్దేశపూర్వకంగానే ఈ వ్యాపార ప్రదేశాన్ని నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 5సం॥ లలో లక్షలలో పన్నులు చెల్లించినప్ప టికి, గత పాలకుల నిర్వాకం వలన కోట్లలో నష్టపోయామని, తమకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు. ప్రస్తుతం ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ దుస్థితి నుంచి వ్యాపారులను కాపాడవలసి నదిగా వ్యాపారులు కోరుతున్నారు.

# జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలు ప్రారంభం





కొయ్యూరు : పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొట్టిగుళ్ళ భాగ్యలక్ష్మి మంగళవారం మండలకేంద్రంలో పర్యటించారు.. తహశీల్దార్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. అనంతరం సిఏహెచ్ స్కూల్లో జరుగుతున్న జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీలను ఆమె ప్రారంభించారు. జిల్లాస్థాయిలో జరిగిన రెజ్లింగ్ పోటీలలో 27 మంది అభ్యర్థుల ఎంపికయినట్లు పిడి అంబటి నూకరాజు తెలిపారు. వీరందరూ, రాష్ట్రస్థాయిలో విజయవాడలో జరిగే రెజ్లింగ్ పోటీలలో ఆడతారు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సింగవరంలో గల కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ ను ఆమె ప్రారంభించారు. రైతులకు లక్షలాది రూపాయలు రుణాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను, అమలు చేయటం, ఎంతో శుభపరిణామమన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత బడుగు రమేష్, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు అప్పన్న గజ్జయ దొర, గాడి సత్తిబాబు, సి.ఎ.హెచ్.హెచ్ ఎం.దేవిశ్వరరావు, అధిక సంఖ్యలో వైయస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇళ్ళు మంజూరు : కె.కె.రాజు



అక్కయ్యపాలెం : 36వవార్డు జాషువా నగర్ వార్డు ఆఫీస్ లో జరిగిన వార్డు సభలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ అర్హత గలిగిన ప్రతీ ఒక్కరికీ ఇల్లు మంజూరు అవుతుందన్నారు. అధికారులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకొని అర్హులైన వారందరిని ఎంపిక చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జి.వి యం.సి. జోన్-4 ఏ. పి.డి చిట్టిబాబు, జి.వి.యం.సి అధి కారులు, 36వవార్డు అధ్యక్షులు కె.పి.రత్నాకర్, నమ్మి నాగేశ్వర రావు, బొట్టా ఈశ్వరమ్మ, వి.శివప్రసాద్, శంకర్, శ్రీను, దాసు, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఇల్లు పథకంలో అర్హుల జాబితాలో
## పేర్లు లేనివారి దరఖాస్తుల స్వీకరణ



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పిలుపు మేరకు 37 వ వార్డు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడ్డేటి నాగేశ్వరరావు (నాగు) ఆధ్వర్యంలో అందరికీ ఇల్లు పథకంలో ఇటీవల జివిఎంసి అధికారులు తెలియపరిచిన అర్హుల జాబితాలో పేర్లు లేనివారు వారి యొక్క వైట్ రేషన్ కార్డు మరియు ఆధార్‌కార్డు దరఖాస్తులు జతపరిచి జివిఎంసి అధికారులు ఏపీడి చిట్టిబాబు హౌసింగ్ ఏఈ, సిఓ శంకర రావు సమక్షంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిడి చిట్టిబాబు మరియు హౌసింగ్ ఏఈ ప్రజలకు మన ప్రియతమ నాయకులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల పై వివరిం చడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వెంగళ రావు వైసీపీ నాయకుడు నీలీ రవి, బీసీ సెల్ ప్రెసిడెంట్ పి గణేష్, మహిళా ప్రెసిడెంట్ పి పద్మ, కన్వీనర్లు పి.అప్పా రావు, సి.కాంతరాజు బుజ్జి జీవీఎంసీ ఆర్‌పిలు బిఎల్‌ఓలు, వార్డు వాలంటరీలు పాల్గొన్నారు

# తల్లిదండ్రులు పిల్లలు పట్ల వివక్ష చూపకూడదు

**- బాల్యవివాహాలు అరికట్టాలి, పిల్లలతో తల్లితండ్రులు స్నేహపూర్వకంగా ఉండాలి - ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి**
**- రాష్ట్ర మహిళా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత**




విశాఖపట్నం : తల్లిదండ్రులు పిల్లలు పట్ల వివక్ష చూపకూడదని రాష్ట్ర మహిళా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి తానేటి వనిత తెలిపారు. వై.యస్.ఆర్. కిశోరి వికాసము మూడవ దశ ప్రారంభోత్సవ కార్యక్రమంనకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో బాల్యం, యవ్వనం, వృద్ధాప్యంలు ఉంటాయని, పిల్లలు బాల్యం నుండి యవ్వనంలోకి వచ్చినపుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. యవ్వనంలో పిల్లలు తీసుకున్న నిర్ణయాలు వలన వారి జీవితాల్లో ఆ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతుందని, భార్య భర్త ఉద్యోగులు, రాజకీయ నాయకులు వారి పిల్లలను చూసుకోవడానికి సమయం చాలక పిల్లలతో గడిపిన కాలం తక్కువగా ఉంటుందని వివరించారు. తల్లి తండ్రులు పిల్లలతో గడపటానికి కొంత సమయం కేటాయించాలని, పిల్లలతో స్నేహ పూర్వకంగా ఉండాలని చెప్పారు. ప్రతి విషయంలో తల్లిదండ్రులు పిల్లలతో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా ఆడ పిల్లలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. తల్లి, తండ్రులకు పిల్లలు లోబడి ఉండాలని, గుడ్ టచ్ బేడ్ టచ్ లను గమనిస్తూ ఉండాలని, కొంతమంది స్పర్శలను గమనిస్తూ ఉండాలని ఏమైనా అనుమానం ఉంటే తల్లి, తండ్రులతో చెప్పాలని లేదా టీచర్లతో చెప్పాలన్నారు. తల్లి, తండ్రుల పరిరక్షణలో ఉన్నవారు ఏ ఇబ్బందులకు గురికారని, తల్లి, తండ్రుల మాటలకు లోబడిన వారు వివిధ సమస్యలకు గురికారని పేర్కొన్నారు. మహిళ రక్షణకు ఎన్నో చట్టాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలన్నారు. శరీరాన్ని మంచి వస్త్రాలతో కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయలను నేర్పించాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. పిల్లలను చదివిస్తే అమ్మ ఒడి పథకం ద్వారా తల్లి ఖాతాలోనికి 15 వేల రూపాయలు జమ అవుతాయన్నారు. పిల్లలు వ్యక్తిగత పోషన, జాగ్రత్తలు పాటించాలని, మంచి ఆరోగ్యంతో ఉండాలని చెప్పారు. రక్త హీనత లేకుండా మంచి ఆహారం తీసుకోవాలని, తల్లితండ్రులు పిల్లలు పట్ల వివక్ష చూపకూడది తెలిపారు. రాష్ట్రంలోని పిల్లల్లో 53 శాతం రక్త హీనత ఉన్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిని తగ్గించాలనే దానిపై ముఖ్యమంత్రి పట్టుదలతో ఉన్నారన్నారు. మహిళలు, పిల్లలందరూ పౌష్టికాహారం తీసుకోవాలని, పౌష్టికాహారం అంగన్ వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. బాల్య వివాహాలు అరికట్టాలని, బాల్య వివాహాలు అరికట్టాల్సి బాధ్యత తల్లి, తండ్రులు పై ఉన్నదని, పిల్లలను బాగా చదివించాలని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ముఖ్యమంత్రి మహిళల కోసం మద్యపాన నిషేధం దశల వారీగ అరికడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ భవిశ్యత్తు యువత చేతిలో ఉందన్నారు. భారత దేశంలో ఒక సంస్కృతి సంప్ర దాయాలు ఉంటాయన్నారు. భారత దేశ వివాహ చట్టం గొప్పదని పేర్కొన్నారు. విదేశీ వ్యామోహంతో వారి సంస్కృతి సంప్రదా యాలను పాటిస్తున్నారని, అలాంటి వాటిని విడనాడాలని చెప్పారు. విలువలతో కూడిన జీవితాన్ని పూర్వీకులు నేర్పించారని తెలిపారు. మహిళా ఓ గొప్ప శక్తి అని, భారత స్వాతంత్ర్యలో మహిళలూ పాల్గొన్నారన్నారు. బాల్య వివాహాలు అరికట్టాలని, తల్లి, తండ్రులు ఆడ పిల్లలకు 18 సంవత్సరాల వయసు దాటిని తరువాతే వివాహాలు చేయాలని, పిల్లలకు పౌష్టికాహారం పెటితే వారిలో రక్తహీనత లేకుండా ఉంటుందన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటే వారికి జన్మనిచ్చే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. భవిష్యత్తులో పిల్లలు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని మంచి మంచి ఉద్యోగాలు సంపాదించాలని, యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని, మహిళలు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు బీశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ పిల్లల రక్షణకు ఒక ప్రత్యేక చట్టం ఉందని, ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. మహిళలు బాగా చదువుకొని తల్లి, తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, పిల్లలకు తల్లి, తండ్రులు స్నేహితులుగా ఉండాలన్నారు. కౌమార దశలో రక్త హీనత జరుగుతుందని, దీనిని అధిగ మించేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. వివాహ వయసు 18 సంవత్సరాలు కంటే తక్కువ ఉండకూడదని, బాల్య వివాహాలు అరికట్టాలని తెలిపారు. విఎంఆర్డిఎ అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనివాస ్ రావు మాట్లాడుతూ రాష్ట్రంను అభివృద్ధి దిశలో తీసుకువెల్లిడంలో ఒక భాగంగా వైయస్ఆర్ కిశోరి వికాశంను ముఖ్యమంత్రి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి మహిళ చదుమకొని డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని చెప్పారు. బాలలపై దాడులు జరగకుండా ప్రభుత్వం నిర్భయ చట్టం తీసుకువచ్చిందని తెలిపారు. పిల్లలు స్కూలుకు వెలితే సంవత్సరానికి 15 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని పథకంను ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రవేశపెట్టారని తెలిపారు. గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ స్త్రీ తమ హక్కులు, చట్టాలు గూర్చి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శారీరకంగా ఆరోగ్య విషయాలపై జాగ్రత్తలు పాటించాలన్నారు. కె.జి.హెచ్. గైనకాలజిస్టు డా. శైలజ పిల్లల ఆరోగ్య విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్ పర్సన్ గంటా హైమావతి, ఆర్.జె.డి. పద్మ, ప్రాజెక్టు డైరక్టర్ సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా మంత్రులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ -2 ఎం.వి. సూర్యకళ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వైయస్ఆర్ కిషోరి వికాశం అనే కర పత్రిక, గోడ పత్రికలను ఆవిష్కరించారు.

## తిమ్మాపురం, విజ్ఞాన్ విద్యార్ధి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



భీమునిపట్నం: సి బి యస్ సి క్లష్టర్స్ కర్ణాటక లో నిర్వహించిన, అండర్ -19 స్కేటింగ్ పోటిల్లో విశాఖపట్నం తిమ్మాపురం విజ్ఞాన్ విద్యాలయం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్ధి దేవసిష్ మహతో కు మూడువందల మీటర్ల విభాగంలో వెండిపతకం,వంద మీటర్ల విభాగంలో కాంస్య పథకం సాదించి. ఈ విద్యార్ధి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విజ్ఞాన్ విద్యాలయాల చైర్మన్ లావు రత్తయ, విద్యార్ధి దేవసిష్ మహతో, ను అభినందించి, రెండువేలు నగదును బహూకరించారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కమిషనర్‌ను బదిలీ చేయాలి: సిపిఐ డిమాండ్

కాకినాడ: ప్రజలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్‌ను వెంటనే బదిలీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు డిమాండ్ చేశారు.మంగళవారం మంచి నీటి సమస్య మీద ఉదయం 10:00 నుండి సాయంత్రం 4గంటల వరకు ఆందోళన చేస్తున్న కనీసం పలుమార్లు కమిషనర్‌తో. సంప్రదించినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ సమస్య పరిష్కారానికి నిర్లక్ష్యం చేస్తున్నారని ఇది చాలా అన్యాయం అన్నారు .ఒక పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం అధికారులు పారదర్శకంగా ఉండాలి ,ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని చెపుతున్నా దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న కమీషనర్ రమేష్‌ను వెంటనే బదిలీ చేయాలన్నారు .గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్లు ప్రజల సమస్యలు తెలుసుకుని అవసరమైతే వార్డులో తిరిగే వారిని ప్రస్తుత కమిషనర్ దానికి విరుద్ధంగా ఉన్నారన్నారు. దీనిమీద ప్రభుత్వం దృష్టిసారించి కమీషనర్‌ను బదిలీ చేయాలని ఆయన కోరారు.

## ఉచిత హోమియో, కంటి వైద్య శిబిరం



రావులపాలెం: స్థానిక సత్యసాయి సేవా పుష్పం, సేవాకేంద్రంలో మంగళవారం వేమగిరి పరమ హంస యోగానంద నేత్రాలయ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న డా॥ పి. హరీష్ కంప్యూటర్‌తో 108 మందికి తలపోటు పరీక్షలు, చత్వారం పరీక్షలు నిర్వహించారు. 21 మందికి కళ్ళజోళ్ళు అందించగా 6గురికి క్యాటరాక్ ఆపరేషన్ నిమిత్తం వేమగిరి ఆసుపత్రికి పంపించడమైనదని, అదేవిధంగా ఆయుర్వేద వైద్య సేవా శిబిరంలో డా॥ పి. హరీష్ 65 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారని సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం పర్వత వర్ధనరావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కొవ్వూరి వివేకానందరెడ్డి, ఎస్‌విఎస్ రెడ్డి, నడింపల్లి రామకృష్ణంరాజు, ఆర్ఎంపి గోపాలరెడ్డి, సత్తి సూర్యావతి, సాయిదేవి, సుజాత, చిన్నం లక్ష్మి, తమలంపూడి నాగమణి, ధనలక్ష్మి, సాయిలక్ష్మి, పద్మ, మాధురి, పెడసనగంటి బంగారం తదితరులు సేవలు అందించారు.

## ఉపాధి హామీ పథకంపై గ్రామ సభ



రావులపాలెం: రావులపాలెం గ్రామ పంచాయితీ వద్ద ప్రత్యేకాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళిక గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేపట్టబోయే పనుల గూర్చి ప్రజలకు, కూలీలకు ఎపిఓ సత్యవతి, టెక్నికల్ అసిస్టెంట్ సాయి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లిడి తిరపారెడ్డి, గొలుగూరి మునిరెడ్డి, సుధాకరరెడ్డి, గ్రామ వాలంటీర్లు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణి




భీమునిపట్నం: భీమిలి జోన్ పరిది 8వ వార్డు జీవీఎంసీ ఉన్నత పాఠశాల లో సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ జోన్ 4 భీమునిపట్నం సేవా సమితి మరియు మోహి సన్ స్కూల్ హెల్త్ ఐ కేర్ ప్రాజెక్ట్ వారు ఎనిమిది మంది విద్యార్థులకు మంగళవారం ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ సింహాచలం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల పిల్లలకు ఉచితంగా కంటి అద్దాలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు మరియు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఈ సాయి కృష్ణ పి సాయిరాం ఎల్ రామకృష్ణ హచ్ చంద్రశేఖర్ ఎన్ వి ఎస్ సాయి కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓగా శారద



కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాంతీయ పర్యావేక్షణాధికారిగా టి.శారద భాద్యతులు స్వీకరించారు. ఇంటర్మీడియట్ విద్యామండలి ఆదేశాల మేరకు ఆర్ఐఓగా భాద్యతులు స్వీకరించిన ఈమె సామర్లకోట జూనియర్ కళాశాలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తూ ఆర్ఐఓగా పదోన్నతిపొందారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని కళాశాలలు బోర్డు నియనిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా కార్యాల సిబ్బంది తదితరులు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జీవో 349 అమలుపై అర్చకులు హర్షం సీఎం జగన్‌కు పుష్పాభిషేకం



కాకినాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అర్చకులకు ఇచ్చిన హామీ ప్రకారం జీవో 349ను విడుదల చేసినందుకు అర్చకులు హర్షం వెలిబుచ్చారు. స్థానిక బాలత్రిపుర సుందరి ఆలయంలో రాయవరపు ప్రభాకరరావు ఆధ్వర్యంలో అర్చకులు సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పుష్పాభిషేకం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రాష్టంలో బ్రాహ్మణులకు ఉన్న ప్రధాన సమస్య అర్చకులు యొక్క వంశ వృత్తి అన్నారు. 2007 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అందరికీ వంశపారపర్యంగా హక్కును కల్పిస్తూ ఒక జీవోను తీసుకొచ్చినట్టు గుర్తు చేశారు. కాగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో బ్రాహ్మణులకు ఇచ్చిన హామీ ప్రకారం సీఎం అయిన తర్వాత జీవో నంబర్ 349 అమలు చేసి అర్చక కుటంబాలను సంతోష పెట్టారన్నారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిషలు పని చేస్తూ రోజకొక కొత్త విధానంతో రాష్ట్ర ప్రజల సంక్షేమానికి బాటలు వేస్తున్న జగన్ పాలనను కొనియాడారు. ప్రజల కష్టాలు తీరాలంటే జగన్ పాలనరాష్ట్ర ప్రజలకు అవసరమన్నారు.ఈ సందర్భంగా అన్ని ఆలయాల్లో అర్చకులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పసుమర్తి సత్యనారాయణ, కప్పగంతుల సామిరామ్ శర్మ, టి. శివరామయ్య, మర్ల జగన్నాధం, బాదంపూడి రవి, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతులుగా ఉండేందుకే వైద్య పరీక్షలు

### ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మన్యం భాస్కరరావు



రావులపాలెం: నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని పూర్తి ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మన్యం భాస్కరరావు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మన్యం భాస్కరరావు, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు యలమర్తి రాంబాబుల ప్రోద్బలంతో రావులపాలెం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిధిగా మాజీ ఎమ్‌పిటిసి జవ్వాది రవిబాబు ప్రారంభించిన శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. మన్యం భాస్కరరావు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక అనారోగ్యంతో బాధపడుతున్నారని, అందరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని పూర్తి ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆకాంక్షించారు. ఉదయం 6 నుండి సాయంత్రం 4 వరకు జరిగిన సంపూర్ణ ఆరోగ్య పరీక్షా శిబిరంలో డిస్ట్రిక్ట్ మేనేజరు వి. రవీంద్ర, సేల్స్ మేనేజర్ డి. శివానందం, మండల ల్యాబ్స్ జోనల్ సేల్స్ మేనేజరు పి.ఎస్.ఎన్. రాజులు పాల్గొని పరీక్షలు నిర్వహించారు.

ఈ వైద్య శిబిరంలో 3 వేలు విలువ చేయు గుండె, కిడ్నీ, లివర్, మధుమేహం (షుగర్), థైరాయిడ్, ఎముకలు, రక్తము మొదలగు అవయవాలకు సంబంధించిన 57 రకాల రక్త పరీక్షలు కేవలం 550 రూపాయలకు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం పర్వత వర్ధనరావు, కొత్తపేట నియోజక వర్గ కన్వీనర్ మన్యం భాను, ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి మండవిల్లి వెంకటేశ్వరరావు, సమయమంతుల సుబ్బారావు, సమయమంతుల చైతన్య, కంచర్ల మాణిక్యాలరావు, కంచర్ల గోపాలం, పులవర్తి గోపాలకృష్ణ, తుమ్మలపల్లి గోపాలకృష్ణ, మండవిల్లి చిట్టిబాబు, వాడపల్లి కనకం, రమేష్, కాశీ విశ్వనాథ్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## అవంతిలో ఫ్రెషర్స్ డే వేడుకలు




భీమునిపట్నం: తగరపువలస అవంతి కళాశాలలో ఉన్న అవంతి ఇన్ఫిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటుకల్ ఫెషర్స్ డే వేడుకలు కళాశాల ఆడిటోరియం లో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ కె.జి.హెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. బి అర్జున విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో చాలా అవకాశాలు ఉన్నాయనీ అన్నారు. గతంలో కంటే ఫార్మసీ రంగం బాగా అభివృద్ధి చెందిందనీ చెప్పారు. అవంతి కళాశాలలో సీటు రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. శాస్త్ర పరిశోదన పై దృష్టి పెట్టాలని నేడు సమాజంలో అనేక రోగాలు అయిన డెంగ్యూ,సైన్ ఫ్లూ, వంటి వ్యాదులకు కొత్త ఔషదాలను కనుగొనడం పై పరిశోదణ చెయాలని ఫార్మసిస్టు ల పాత్ర సమాజం లో చాలా ముఖ్యమని తెలిపారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన డబ్ల్యు. ఎన్.ఎస్. గ్లోబల్ సర్వీసెస్ లొకేషన్ హెడ్ జనరల్ మేనేజర్ ఆర్.ఎల్. నారాయణ మాట్లాడుతూ అవంతి కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతో పాటు ,క్రమశిక్షణ కూడా ఉంటుందని చెప్పారు. మంత్రి అవంతి శ్రీనివాసరావు ఇంటిపేరు ముత్తెంశెట్టి అయినా కూడా ఆయనను అవంతి శ్రీనివాసరావు అని పిలుస్తున్నారు అంటే ఆయన కళాశాలలతో ఎంతో మంచి పేరు కలిగి ఉన్నట్లు ప్రతీ ఒక్కరూ అర్థంచేసుకోవచ్చని తెలిపారు. ఇక్కడ చదువుకున్న ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలను చేరుకున్నారని చెప్పారు. విద్యార్థులు ఒకరిపట్ల ఒకరు అభిమానంగా ఉండాలని ,ఎలాంటి ర్యాగింగ్ లు చేయవద్దని అన్నారు. బారత దేశంలో ఏ రంగంలో లేని అవకాశాలు ఫార్మసీ రగంలో కలదని మరియు సాఫ్ట్ వేర్ రంగాల్లో కన్నా అదిక వేతనాలు పొందు తున్నారని తెలిపారు.

కానీ పరిశ్రమలకు కావలిసిన నైపుణ్యాలను కళాశాల విద్యార్థులు కళాశాల స్థాయి నుండే నేర్చు కోవాలని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఆంధ్రా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. సత్యనారాయణ, అవంతి విద్యాసంస్థల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ వి శ్రవణ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ ఎంవివిఎస్ నందిష్ , డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఎం వి గణేష్, ఎన్.రాఘవరావు , ఎఐపిఎస్ ప్రిన్సిపల్ ఎం.బి.వి రాజు, పి ఓ వై శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం వర్షంలో నిరసన

### ఖాళీ బిందెలతో కార్పొరేషన్ ముట్టడి

### స్మార్ట్ సిటీ కాదు -అవినీతి సిటీ సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు




కాకినాడ : గోదావరి చెంతనే ఉన్న కాకినాడ కార్పొరేషన్‌కి తాగునీరు లేదని కాకినాడ చెందిన అపార్ట్మెంట్ వాసులకు మంచినీరు సౌకర్యం కల్పించాలని ,డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, ఇంటిపన్ను చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం స్థానిక కాకినాడ కార్పొరేషన్ కార్యాలయాన్ని వందలాది మంది ఆందోళన కారులు ముట్టడించారు .అంతకు ముందు డైరీఫార్మ్ నుండి జోరు వానలో ఖాళీ బిందులు పట్టుకుని ప్రదర్శనగా కాకినాడ కార్పొరేషన్ చేరుకున్నారు .మంచినీటి సౌకర్యం కల్పించాలని ,డ్రైనేజి మంజూరు చేయాలని ఇవ్వాలని ,సిపిఐ జిందాబాద్ అంటూ ఆందోళనకారులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. కమిషనర్ వెంటనే రావాలని మాసమస్యలు పరిష్కరించాలని పెద్దఎత్తున నినాదాలు ఇచ్చారు సుమారు మూడు గంటలపాటు ఆందోళన కొనసాగించారు.ఛాంబర్ ముందు కూర్చుని సాయంత్రం వరకు అక్కడే ఉన్నారు . మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ ,ఈఈ వచ్చి సిపిఐ జిల్లా కార్యదర్శి మధుతో చర్చలు జరిపారు.కమిషనర్ వచ్చే వరకు మా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఇక నుంచి కదిలే ప్రసక్తే లేదని ఆందోళన కారులు వేసుకుని కూర్చున్నారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధుమాట్లాడుతూ గత వారం రోజులుగా తాగడానికి మంచినీరు లేక కాకినాడ అపార్టుమెంటు వాసులు ఉన్నారని ఆయన తెలిపారు .ఒక వారం రోజులుగా వర్షపు నీరు , మురికి నీరు ఇళ్లలోకి వచ్చిందని దీనివల్ల భయభ్రాంతులకు గురవుతున్నారు .భయంతో ప్రజలు ఉన్నారని ఆయన తెలియజేశారు .కోట్ల రూపాయలు కాకినాడ స్మార్ట్ సిటీ నిధులు నిధులు ఎక్కడికి పోతున్నయని అర్థం కావట్లేదని అవినీతి కాకినాడగా తయారయింది అని ఆయన పేర్కొన్నారు .ఇది వెంటనే చేయకపోతే రాష్ట్ర కమిటీ తో ఆలోచించి ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు

.కాకినాడ మూడు కూడళ్లలో రాస్తారోకో నిర్వహించి చేస్తామని తెలియజేశారు .ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు పనులు లేక అర్థాకలితో అలమటిస్తున్నారు.ఇంటిపన్ను లు వేయాలని అన్నారు.ఈకార్యక్రంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లోవరత్నం ఆందోళనకారులు కుమారి, జీవన ,వరలక్ష్మి ,బాషా శ్రీనివాస్,ప్రసాద్ ,జాన్ పాల్గున్నారు.

## విద్యార్థుల్లో మార్పుకోసమే ఆనంద వేదిక



రావులపాలెం: విద్యార్ధుల ప్రవర్థనలో మార్పు తీసుకురావడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆనంద వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆనంద వేదిక జిల్లా రోసర్స్ పర్సన్ శ్యామ్‌కుమార్, నిర్మలా కుమారిలు తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో రావులపాలెం మండలంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఆనంద వేదిక శిక్షణా కార్యక్రమాన్ని రావులపాలెం స్కూలు కాంప్లెక్ చైర్మన్ ఎం. సుబ్బరాజు ప్రారంభించగా రిసోర్స్ పర్సన్ ఉపాధ్యాయులకు వివిధ అంశాల్లో శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏం.ఐ.ఎస్. మూర్తి, సిఆర్‌పిలు మూర్తి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసు, శ్రీలక్ష్మిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# 100 కోట్లు జరిమానా వేశారు.. గుర్తులేదా?




అమరావతి: ఇసుక కొరత అంటూ టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వర్షాలు, వరదలు కారణంగానే ఇసుక సరఫరా సమస్యగా మారిందని మంత్రి వివరించారు. వరదలు తగ్గగానే ఇసుక సరఫరాను పునరుద్ధరణ పూర్తిస్థాయిలో చేపడతామని వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం పారదర్శక నూతన ఇసుక పాలసీని తీసుకొచ్చిందని తెలిపారు. పాలసీ ప్రారంభించినప్పటి నుండి ఎన్నడూ లేని విధంగా నదుల్లో వరద వస్తోందన్నారు. రైతులకు మేలు చేసేలా నదులు ప్రవహిస్తున్నాయన్నారు. గత పదేళ్లుగా కరవుతో ఉన్న రాష్ట్రం ఇప్పుడు నీళ్లతో కళకళలాడుతోందన్నారు.

టీడీపీ అనవసర రాజకీయం చేస్తోంది..

ఏడాదికి 2 కోట్లు క్యూబిక్ మీటర్లు ఇసుక అవసరం ఉందని.. ఇప్పుడు 10 కోట్లు క్యూబిక్ మీటర్లు ఇసుక లభిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 6 లక్షలకు పైగా క్యూబిక్ మీటర్ల ఇసుకను సరఫరా చేసామని మంత్రి చెప్పారు. వరద తగ్గేలోపు సీసీ కెమెరాలు, వెయింగ్ బ్రిడ్జ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనిపై టీడీపీ అనవసర రాజకీయం చేస్తోందని ధ్వజమెత్తారు. టీడీపీ నేతలు ఇసుకను దోచుకున్న తీరు ప్రజలందరికీ తెలిసిందేనని..ఇసుకతోనే టీడీపీ వాళ్లు ఓడిపోయారని విమర్శించారు.

ఇసుక దోపిడీ వలనే బోటు ప్రమాదం..

పట్టా భూముల్లో ఉన్న ఇసుకను కూడా సరఫరా చేస్తామని.. 82 పట్టా భూములను గుర్తించామని మంత్రి వెల్లడించారు.






# యంపీ మాధవి వివాహ రిసెప్షన్‌లో సీఎం జగన్

విశాఖపట్నం: అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, కుసిరెడ్డి శివప్రసాద్ వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. మాధవి, శివప్రసాద్ దంపతులను సీఎం ఆశీర్వదించారు. సాయిప్రియా రిసార్ట్స్‌లో మంగళవారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది. రిసెప్షన్ వేడుకలో బంధుమిత్రులతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కాగా, యంపీ మాధవి, శివప్రసాద్ వివాహం కొయ్యూరు మండలం శరభన్నపాలెంలోని మాధవి స్వగృహంలో శుక్రవారం తెల్లవారుజామున (3.15 గంటలకు) జరిగిన సంగతి తెలిసిందే.

పాతికేళ్ల వయసులోనే మాధవి పార్లమెంట్ సభ్యురాలిగా ఎన్నిక అయ్యారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గొడ్డేటి మాధవి అరకు పార్లమెంట్ నుంచి భారీ ఆధిక్యతతో ఎంపీగా విజయం సాధించారు. ఉపాధ్యాయురాలిగా ప్రస్థానం ప్రారంభించిన మాధవి. ఈ ఎన్నికల్లో 30 ఏళ్లుగా రాజకీయ చక్రం తిప్పిన కిశోర్ చంద్రదేవ్‌ని ఓడించారు. ఆమె తండ్రి మాజీ ఎమ్మెల్యే దేముడు. కాగా, కుసిరెడ్డి శివప్రసాద్ మాధవి చిన్ననాటి స్నేహితుడు కావడం విశేషం.

**ముఖ్యమంత్రికి అభినందనలు..**

ఢిల్లీ పర్యటన ముగించుకుని విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సీఎం జగన్‌ను చైతన్య స్రవంతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రెహమాన్ కలిశారు. సంపూర్ణ మద్య నిషేధం దిశగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేయడాన్ని ఆమె అభినందించారు. కాగా, షిరీన్ విశాఖ టీడీపీ నగరాధ్యక్షుడు ఎస్.ఏ. రెహమాన్ భార్య కావడం గమనార్హం.

## ముఖ్యమంత్రికి వీడ్కోలు



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి అరకు పార్లమెంటు సభ్యులు . గొడ్డేటి మాధవి వివాహ రిసెప్షన్ కు హాజరైన అనంతరం తిరిగి విశాఖపట్నం విమానాశ్రయం నుండి 7.30 గంటలకు విజయవాడకు బయలుదేరారు. ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు భరత్, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, నగర పోలీసు కమీషనర్ రాజీవ్ కుమార్ మీనా, శాసన సభ్యులు గుడివాడ అమర్ నాథ్, కరణం ధర్మశ్రీ, తదితరులు ఉన్నారు.

# టీమిండియా నయా చరిత్ర




రాంచీ: దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను టీమిండియా క్లీన్‌స్వీప్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించింది. చివరిదైన మూడో టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 202 పరుగుల తేడాతో గెలిచి కొత్త అధ్యాయాన్ని లిఖించింది. తొలి రెండు టెస్టులను సునాయాసంగా గెలిచిన టీమిండియా.. మూడో టెస్టులో సైతం అదే జోష్ కనబరిచి సిరీస్‌ను 3-0తేడాతో కైవసం చేసుకుంది.

టెస్టు ఫార్మాట్‌లో దక్షిణాఫ్రికాను భారత్ క్లీన్‌స్వీప్ చేయడం ఇదే తొలిసారి. ఫలితంగా నయా రికార్డును సాధించింది. టెస్టు ఫార్మాట్‌లో ఇరు జట్లు ముఖాముఖి పోరులో దక్షిణాఫ్రికానే పైచేయి ఉండగా, స్వదేశంలో జరిగే టెస్టుల విషయంలో టీమిండియాదే పైచేయిగా ఉంది. కేవలం భారత్‌లో సఫారీలతో ఒక్క సిరీస్‌ను మాత్రమే టీమిండియా కోల్పోయింది. కాకపోతే దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ ఇంకా టెస్టు సిరీస్‌ను గెలవలేదు.

ఈ సిరీస్ ముందు వరకూ దక్షిణాఫ్రికాపై ఏ టెస్టు సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేయలేదు. దాన్ని ఇప్పుడు విరాట్ గ్యాంగ్ సాధించింది. ఇక దక్షిణాఫ్రికాపై భారత్‌కు ఇదే అతి పెద్ద విజయం.

# చిదంబరానికి ఊరట



న్యూఢిల్లీ : ఐఎన్‌ఎక్స్ మీడియా కేసులో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత పీ చిదంబరానికి ఊరట లభించింది. ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఆయనకు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. చిదంబరం అరెస్టయిన రెండు నెలల తర్వాత ఆయనకు బెయిల్ లభించడం గమనార్హం. ఈ కేసులో తనకు బెయిల్ నిరాకరిస్తే ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ చిదంబరం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఇదే కేసులో ఆయన ఈడీ కస్టడీలో ఉండటంతో చిదంబరం జైలులోనే గడపాల్సి ఉంది. ఐఎన్‌ఎక్స్ మీడియా అవినీతి కేసులో చిదంబరంను సీబీఐ ఆగస్ట్ 21న అరెస్ట్ చేసింది. ఈ కేసులో చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరంతో పాటు మరికొందరు ఉన్నతాధికారులపైనా సీబీఐ చార్జిషీట్ నమోదైంది.



*ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో సామాన్య యువతని సైతం నాయకులుగా తీర్చిదిద్దే ఆంధ్రప్రదేశ్ అపర చాణిక్యుడు. రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డిని ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని దీపావళి శుభాకాంక్షలు ముందస్తుగా తెలియజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ.*

# మున్సిపల్ ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్ : తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మున్సిపల్ వార్డుల విభజన, రిజర్వేషన్లకు సంబంధించి పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణ కొనసాగింది.

అయితే తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టివేసింది. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని ఈ సందర్భంగా కోర్టు తెలిపింది. దీంతో మున్సిపల్ ఎన్నికలకు నిర్వహణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com